रजिस्ट्री सं. डी-२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య. డి-221

मूल्य रू. १५.००
Price Rs. 15.00
మూల్యము : రూ. 15.00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ
भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | भुधवार | ४ मार्च, २०२० | फाल्गुणा | खंण्ड २७ |
| No.1 | New Delhi | Wednesday | 4 March, 2020 | Phalguna | Vol. 27 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | బుధవారము | 4 మార్చి, 2020 | ఫాల్గుణ | సంపుటము 27 |

MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 10th February, 2020

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Black Money (Undisclosed Foreign Income and Assets) and Imposition of Tax Act, 2015 [Act No.22 of 2015], (2) The Aadhaar (Targeted Delivery of Financial and Other Subsidies, Benefits and Services) Act, 2016 [Act No.18 of 2016] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) నల్లధనము (వెల్లడిచేయని విదేశీ ఆదాయము మరియు సంపదలు) మరియు పన్నువిధింపు చట్టము, 2015 (2015లోని 22వ చట్టము) (2) ఆధార్ (విత్తీయ మరియు ఇతర సబ్సిడీలు, లబ్ధులు మరియు సేవల లక్షిత బట్వాడా) చట్టము, 2016 (2016లోని 18వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించనైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావింపవలెను.

# ఆధార్ (విత్తీయ మరియు ఇతర సబ్సిడీలు, లబ్ధులు మరియు సేవల లక్షిత బట్వాడా) చట్టము, 2016.

## 2016లోని 18వ చట్టము.

(25 మార్చి, 2016)

భారతదేశములో నివసించే వైయక్తిక వ్యక్తులకు ఏకైక గుర్తింపు సంఖ్యలు కేటాయించడం ద్వారా, భారత సంచిత నిధి [1][లేదా రాజ్య సంచిత నిధి] నుండి వ్యయమును భరించే విధంగా, వారికి సబ్సిడీలు, లబ్ధులు మరియు సేవలను లక్షిత బట్వాడా చేసే సమర్థవంతమైన, పారదర్శకమైన సుపరిపాలనను సమకూర్చేందుకు, అందుకు సంబంధించిన లేదా ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క అరవై ఏడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### అధ్యాయము-I

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ఆధార్ (విత్తీయ మరియు ఇతర సబ్సిడీలు, లబ్ధులు మరియు సేవల లక్షిత బట్వాడా) చట్టము, 2016 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది, [2]భారత దేశమంతటికిని విస్తరించును. ఈ చట్టములో ఇతర విధంగా నిబంధించబడిననే తప్ప, ఎవరేని వ్యక్తి భారతదేశము వెలుపల చేసిన అపరాధము లేదా అందలి నిబంధనల ఉల్లంఘనలకు కూడా ఇది వర్తించవలెను.

(3) ఇది, కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా అధికారిక రాజపత్రములో నియతము చేసినట్టి తేదీన [3]అమలులోనికి వచ్చును మరియు ఈ చట్టము యొక్క వేరువేరు నిబంధనలకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును మరియు ఈ చట్టము యొక్క ప్రారంభమునకు సంబంధించిన అట్టి ఏదేని నిబంధనలోని ఏదేని నిర్దేశమును, ఆ నిబంధన ప్రారంభమునకైన నిర్దేశముగా అన్వయించుకొనవలెను.

2. ఈ చట్టములో, సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,- నిర్వచనములు.

[4][(ఎ) "ఆధార్ సంఖ్య" అనగా 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద వైయక్తిక వ్యక్తికి జారీ చేయబడిన గుర్తింపు సంఖ్య అని అర్థము. మరియు ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) క్రింద ఉత్పాదన చేయబడిన ఏదేని ప్రత్యామ్నాయ సారూప్య గుర్తింపు చేరియుండును;]

[5][(ఎఎ)"ఆధార్ జీవావరణ వ్యవస్థ" అను పదబంధములో నమోదు చేసుకొను ఏజెన్సీలు, రిజిస్ట్రారులు, అభ్యర్థించు సంస్థలు, ఆఫ్‌లైను సత్యాపన కోరు సంస్థలు మరియు ఏదేని ఇతర వ్యక్తి లేక సంస్థ లేదా వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి సంస్థల సమూహము చేరియుండును;]

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా, పరిచ్ఛేదము 2 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. 2019లోని 34వ చట్టం, పరిచ్ఛేదము 95 మరియు 5వ అనుసూచి ద్వారా "జమ్మూ మరియు కాశ్మీరు రాజ్యము మినహా" అను పదబంధములు లుప్తము చేయబడినవి (31-10-2019 నుండి అమలులోనికి వచ్చును).
3. 12 సెప్టెంబరు, 2016 – పరిచ్ఛేదములు 1 నుండి 10, 24 నుండి 47, అధిసూచన నెంబరు.ఎస్.ఓ. 2927 (ఈ), తేది 12 సెప్టెంబరు, 2016 ద్వారా, భారత రాజపత్రము, అసాధారణ, భాగము II, పరిచ్ఛేదము 3 (ii) చూడుము.
   12 జులై, 2016 – పరిచ్ఛేదములు 11 నుండి 20, 22 నుండి 23, 48 నుండి 59, అధిసూచన నెంబరు.ఎస్.ఓ. 2357 (ఈ), తేది 12 జులై, 2016 ద్వారా, భారత రాజపత్రము, అసాధారణ, భాగము II, పరిచ్ఛేదము 3 (ii) చూడుము.
   25 జులై, 2019 – పరిచ్ఛేదములు 1 నుండి 30, అధిసూచన నెంబరు.ఎస్.ఓ. 2649 (ఈ), తేది 25 జులై, 2019 ద్వారా, భారత రాజపత్రము, అసాధారణ, భాగము II, పరిచ్ఛేదము 3 (ii) చూడుము.
4. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము (3), ఖండము (ఎ) కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
5. అదే చట్టము ద్వారా పరిచ్ఛేదము(3) చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

(బి) "ఆధార్ సంఖ్యాదారుడు" అనగా ఈ చట్టము క్రింద ఆధార్ సంఖ్య జారీ చేయబడిన వైయక్తిక వ్యక్తి అని అర్థము;

[1][(బిఎ) "న్యాయ నిర్ణయ అధికారి" అనగా 33బీ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన న్యాయ నిర్ణయ అధికారి అని అర్థము;

(బిబి) "అపిలేటు ట్రిబ్యునలు" అనగా 33సీ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన అపిలేటు ట్రిబ్యునలు అని అర్థము;]

(సి) "అధిప్రమాణీకరణ" అనగా ఒక వైయక్తిక వ్యక్తి యొక్క జనాభా సంబంధిత సమాచారము లేదా జీవపరిమాణ సంబంధిత సమాచారముతోపాటు ఆధార్ సంఖ్యను సత్యాపన చేయుట కొరకు దాని కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానమునకు పంపు ప్రక్రియ అని అర్థము మరియు సదరు కేంద్ర స్థానము వాటి ఖచ్చితత్వమును లేదా అందలి లోటుపాట్లను తన వద్ద లభ్యంగా గల సమాచారము ఆధారముగా సరిచూచును;

(డి) "అధిప్రమాణీకరణ రికార్డు" అనగా అధిప్రమాణీకరణ జరిగిన సమయపు రికార్డు మరియు దానిని అభ్యర్థించు సంస్థ లేదా వ్యక్తి యొక్క గుర్తింపు మరియు దానికి ప్రాధికార సంస్థ సమర్పించిన స్పందన;

(ఇ) "ప్రాధికార సంస్థ" అనగా 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడిన భారత ఏకైక గుర్తింపు ప్రాధికార సంస్థ అని అర్థము;

(ఎఫ్) "లబ్ధి" అనగా ఒక వైయక్తిక వ్యక్తికి లేదా వైయక్తిక వ్యక్తుల బృందమునకు నగదు లేదా వస్తు రూపములో సమకూర్చబడిన ఏదేని లాభమును చేకూర్చు కానుక, పారితోషికము, సహాయము లేదా చెల్లింపు మరియు కేంద్ర ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి ఏదేని అట్టి ఇతర లబ్ధులు చేరియుండును;

(జి) "జీవ పరిమాణ సంబంధిత సమాచారము" అనగా ఫోటోగ్రాఫు, వేలిముద్ర, ఐరిస్ స్కాన్ లేదా వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి వైయక్తిక వ్యక్తి యొక్క ఇతర జీవ గుణ సంబంధమైన లక్షణములు అని అర్థము;

(హెచ్) "కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానము" అనగా ఆధార్ సంఖ్యాదారులందరికి, ఒకటి లేదా అంతకంటె ఎక్కువ ప్రదేశములలో కేంద్రీకృత దత్తాంశమూలము కలిగివుండి, అట్టి వైయక్తిక వ్యక్తుల తత్సంబంధిత జనాభా సంబంధిత సమాచారము మరియు జీవ పరిమాణ సంబంధిత సమాచారముతో పాటు వాటికి సంబంధించిన ఇతర సమాచారము అని అర్థము;

(ఐ) "ఛైర్‌పర్సన్" అనగా 12వ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన ప్రాధికార సంస్థ యొక్క ఛైర్‌పర్సన్ అని అర్థము;

[2][(ఐఎ) "బిడ్డ" అనగా పదునెనిమిది సంవత్సరముల వయస్సు నిండని వ్యక్తి అని అర్థము;]

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా, పరిచ్ఛేదము 3 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టము ద్వారా, పరిచ్ఛేదము 3 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

(జె) "ప్రధాన జీవ పరిమాణ సంబంధిత సమాచారము" అనగా వేలిముద్ర, ఐరిస్ స్కాన్ లేదా వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి సదరు వైయక్తిక వ్యక్తి యొక్క ఇతర జీవగుణ సంబంధమైన లక్షణము అని అర్థము;

(కె) "జనాభా సంబంధిత సమాచారము" అను పదబంధములో ఆధార్ సంఖ్యను జారీచేయు నిమిత్తము వినియమములచే నిర్దిష్టపరచబడునట్టి వైయక్తిక వ్యక్తి యొక్క పేరు, పుట్టిన తేదీ, చిరునామా మరియు ఇతర సంబంధిత సమాచారం, కానీ ఇందులో తెగ, మతము, కులము, జనజాతి, స్వజాతీయత, భాష, హక్కుల సంబంధిత రికార్డులు, ఆదాయము లేదా వైద్య సంబంధమైన చరిత్ర వంటివి చేరి యుండవు.

(ఎల్) "నమోదుచేయు ఏజెన్సీ" అనగా ఈ చట్టము క్రింద వైయక్తిక వ్యక్తుల యొక్క జనాభా సంబంధిత సమాచారము మరియు జీవ పరిమాణ సంబంధిత సమాచారమును సేకరించేందుకు ప్రాధికార సంస్థచే లేదా సందర్భానుసారము రిజిస్ట్రారుచే నియమించబడిన ఏజెన్సీ అని అర్థము;

(ఎమ్) "నమోదు చేసుకొనుట" అనగా ఈ చట్టము క్రింద అట్టి వైయక్తిక వ్యక్తులకు ఆధార్ సంఖ్యలు జారీచేయు నిమిత్తము నమోదు చేసుకొను ఏజెన్సీలచే వైయక్తిక వ్యక్తుల నుండి జనాభా సంబంధిత మరియు జీవ పరిమాణ సంబంధిత సమాచారమును సేకరించుటకు వినియమములచే నిర్దిష్టపరచబడునట్టి ప్రక్రియ అని అర్థము;

(ఎన్) "గుర్తింపు సమాచారము" ఒక వైయక్తిక వ్యక్తికి సంబంధించి, అతని ఆధార్ సంఖ్య, అతని యొక్క జీవ పరిమాణ సంబంధిత సమాచారము మరియు జనాభా సంబంధిత సమాచారము ఈ పద పరిధియందు చేరి యుండును;

(ఓ) "సభ్యుడు" అను పదములో 12వ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన ప్రాధికార సంస్థ యొక్క ఛైర్‌పర్సన్ మరియు సభ్యుడు చేరియుండును;

(పి) "అధిసూచన" అనగా అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచిత" అను పదబంధము, తత్సంబంధమైన అర్థములు మరియు వ్యాకరణ రూపాంతరములతో తదనుసారముగా అన్వయించుకొనవలెను;

[1][(పిఎ) "ఆఫ్‌లైను సత్యాపన" అనగా ఆధార్ సంఖ్యాదారుని గుర్తింపును అధిప్రమాణీకరణ ద్వారా కాకుండా, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి ఆఫ్‌లైను పద్ధతుల ద్వారా గుర్తింపు యొక్క సత్యాపన ప్రక్రియ అని అర్థము;

(పిబి) "ఆఫ్‌లైను సత్యాపనను కోరునట్టి సంస్థ" అనగా ఆధార్ సంఖ్యాదారుని యొక్క ఆఫ్‌లైను సత్యాపనను వాంఛించు ఎవరేని వ్యక్తి లేదా ఏదేని సంస్థ అని అర్థము;]

(క్యు) "విహితపరచబడిన" అనగా కేంద్ర ప్రభుత్వముచే ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఆర్) "హక్కు సంబంధిత రికార్డులు" అనగా ఏదేని కార్యక్రమము క్రింద ఎవరేని వ్యక్తికి సమకూర్చబడిన లేదా లభ్యము చేయబడిన లబ్ధులు, సబ్సిడీలు లేదా సేవల యొక్క రికార్డులు అని అర్థము;

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా, పరిచ్ఛేదము 3 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

(ఎస్) "రిజిస్ట్రార్" అనగా ఈ చట్టము క్రింద వైయక్తిక వ్యక్తులను చేర్చుకొను ప్రయోజనము నిమిత్తము ప్రాధికార సంస్థ ప్రాధికార మొసగబడిన లేదా గుర్తించబడిన ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ అని అర్థము;

(టి) "వినియమములు" అనగా ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థచే చేయబడిన వినియమములు అని అర్థము;

(యు) "అభ్యర్థించు వ్యక్తి లేదా సంస్థ" అనగా అధిప్రమాణీకరణ కొరకు కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు సంస్థకు ఒక వ్యక్తి యొక్క ఆధార్ సంఖ్య మరియు జనాభా సంబంధిత సమాచారము లేదా జీవ పరిమాణ సంబంధిత సమాచారమును సమర్పించు ఏజెన్సీ లేదా వ్యక్తి అని అర్థము;

(వి) "నివాసి" అనగా నమోదుచేసుకొనుటకైన దరఖాస్తు తేదీకి అవ్యవహిత పూర్వము భారతదేశములో కాలావధి లేదా పన్నెండు మాసములలో నూట ఎనభై రెండు దినములు లేదా అంతకుమించిన అన్ని కాలావధులు కలుపుకొని ఆ మేరకు నివసించిన వ్యక్తి అని అర్థము;

(డబ్ల్యు) "సేవ" అనగా ఒక వైయక్తిక వ్యక్తికి లేదా వైయక్తిక వ్యక్తుల యొక్క సముదాయమునకు ఏదేని ప్రరూపములో సమకూర్చబడిన ఏదేని ఏర్పాటు, సదుపాయము, ఉపయోగిత లేదా ఏదేని ఇతర సహాయము అని అర్థము మరియు కేంద్ర ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి ఇతర సేవలు చేరియుండును.

(ఎక్స్) "సబ్సిడీ" అనగా ఒక వైయక్తిక వ్యక్తికి లేదా వైయక్తిక వ్యక్తుల యొక్క సముదాయమునకు నగదు లేదా వస్తు రూపంలో ఏదేని ప్రరూపముతో సహాయము, తోడ్పాటు, అనుదానము, ప్రభుత్వ ఆర్థిక సహాయము లేదా వినియోజనము అని అర్థము, మరియు కేంద్ర ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి ఇతర సబ్సిడీలు చేరి యుండును.

## అధ్యాయము – II

## నమోదు చేసుకొనుట

3. (1) ప్రతి నివాసి నమోదు ప్రక్రియను పాటిస్తూ తన జనాభా సంబంధిత సమాచారము మరియు జీవ పరిమాణ సంబంధిత సమాచారమును సమర్పించుట ద్వారా, ఆధార్ సంఖ్యను పొందుటకు హక్కు కలిగి ఉండవలెను: ఆధార్ సంఖ్య.

అయితే, కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు అధిసూచించునట్టి ఇతర వర్గమునకు చెందిన వైయక్తిక వ్యక్తులను ఆధార్ సంఖ్యను పొందుటకు హక్కు కలిగి ఉండునట్లుగా చేయవచ్చును.

(2) నమోదుచేసుకొను ఏజెన్సీ, అట్లు నమోదు చేసుకొను సమయములో, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో ఈ క్రింది వివరములను నమోదు చేయించుకొను వైయక్తిక వ్యక్తికి తెలియజేయవలెను, అవేవనగా:-

(ఏ) సమాచారమును ఉపయోగించు రీతి;

(బి) అధిప్రమాణీకరణ సమయంలో ఉపయోగించదలచిన సమాచారమును పాలుపంచుకొను స్వీకర్తల స్వభావము; మరియు

(సి) సమాచారమును పొందుటకు హక్కు కలిగి ఉండుట, దానిని పొందుటకు అభ్యర్థనలు చేయు ప్రక్రియ మరియు అట్టి అభ్యర్థనలు చేయబడవలసిన వ్యక్తి లేక శాఖ ఇన్‌ఛార్జి యొక్క వివరములు.

(3) ప్రాధికార సంస్థ ఉపపరిచ్ఛేదము (1) క్రింద జనాభా సంబంధిత సమాచారము మరియు జీవ పరిమాణ సంబంధిత సమాచారమును పొందిన మీదట సమాచారమును సరిచూచిన పిమ్మటను వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో అట్టి వైయక్తిక వ్యక్తికి ఆధార్ సంఖ్యను జారీ చేయవలెను.

[1][(4) ఉపపరిచ్ఛేదము (3) క్రింద వైయక్తిక వ్యక్తికి జారీ చేయబడిన ఆధార్ సంఖ్య పన్నెండు అంకెల గుర్తింపు సంఖ్యగా మరియు వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో ప్రాధికార సంస్థ ద్వారా ఉత్పాదన చేయబడు వైయక్తిక వ్యక్తి యొక్క వాస్తవ ఆధార్ సంఖ్యకు ప్రత్యామ్నాయంగా ఏదేని ప్రత్యామ్నాయ సారూప్య గుర్తింపు ఉండవలెను.]

బిడ్డల యొక్క ఆధార్ సంఖ్య.

[2][3ఏ. (1) బిడ్డకు ఆధార్ సంఖ్యను జారీచేయు సమయమున నమోదుచేసుకొను ఏజెన్సీ బిడ్డయొక్క తల్లిదండ్రుల లేదా సంరక్షకుని సమ్మతిని కోరవలెను మరియు 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద నిర్దిష్టపరచబడిన వివరములను సదరు బిడ్డ యొక్క తల్లిదండ్రులకు లేదా సంరక్షకునికి తెలియజేయవలెను.

(2) ఆధార్ సంఖ్యదారు ఒక బిడ్డ అయినపుడు, పదునెనిమిది సంవత్సరముల వయస్సు వచ్చిన ఆరుమాసముల కాలావధి లోపల, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో ఆతని యొక్క ఆధార్ సంఖ్యను రద్దు చేయడానికి ప్రాధికార సంస్థకు దరఖాస్తు చేయవలెను. మరియు సదరు ప్రాధికార సంస్థ, ఆతని ఆధార్ సంఖ్యను రద్దు చేయవలెను.

(3) 7వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని, అధిప్రమాణీకరణ ద్వారా తన గుర్తింపును స్థిరపరచుటలో వైఫల్యము చెందినయెడల లేదా ఆధార్ సంఖ్యను కలిగి ఉన్నట్లు రుజువును సమర్పించుటలో లేదా పేరు నమోదు కొరకు దరఖాస్తును సమర్పించడం ద్వారా, ఆధార్ సంఖ్య కేటాయించబడని బిడ్డ విషయములో సదరు పరిచ్ఛేదము క్రింద ఏదేని సబ్సిడీ, లబ్ధి లేదా సేవను సదరు బిడ్డకు నిరాకరించరాదు.]

ఆధార్ సంఖ్య యొక్క లక్షణములు.

4. (1) ఒక వైయక్తిక వ్యక్తికి జారీచేయబడిన ఆధార్ సంఖ్యను ఎవరేని ఇతర వైయక్తిక వ్యక్తికి తిరిగి కేటాయించరాదు;

(2) ఆధార్ సంఖ్య, యాదృచ్ఛిక సంఖ్య అయిఉండి, దానిని ఆ ఆధార్ సంఖ్యాదారునికి సంబంధించినట్టి ఏ విధమైన లక్షణములు లేదా గుర్తింపును కలిగి ఉండరాదు.

[3][(3) ఆధార్ సంఖ్యను కలిగివున్న ప్రతివ్యక్తి తన గుర్తింపును స్థిరపరుచుటకు, భౌతికముగా లేదా ఎలక్ట్రానిక్ ప్రరూపములో అధిప్రమాణీకరణ ద్వారా లేదా ఆఫ్‌లైను సత్యాపన ద్వారా లేదా వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో అధిసూచించబడునట్టి ప్రరూపములో స్వచ్ఛందముగా తన గుర్తింపును ఉపయోగించవచ్చును.

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా, పరిచ్ఛేదము 4 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టము ద్వారా, పరిచ్ఛేదము 5 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
3. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 6, ఉపపరిచ్ఛేదము (3) కొరకు బదులుగా ఉంచబడినది. (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

విశదీకరణ: ఈ పరిచ్ఛేదము నిమిత్తము, అధిప్రమాణీకరణ ద్వారా స్వచ్ఛందముగా ఆధార్ సంఖ్యను ఉపయోగించుట అనగా ఆధార్ సంఖ్యాదారు తెలియజేయు సమ్మతితో మాత్రమే అట్టి ఆధార్‌సంఖ్యను ఉపయోగించుట అని అర్థము.

(4) అభ్యర్థించు వ్యక్తి లేక సంస్థ ఈ క్రింది విధముగా సంతృప్తిచెందినయెడల ఒక వ్యక్తి లేక సంస్థను అధిప్రమాణీకరణను నెరవేర్చుటకు అనుమతించవచ్చును.

(ఎ) వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి గోప్యత మరియు భద్రతా ప్రమాణములను పాటించబడుట; మరియు

(బి) (i) పార్లమెంటు ద్వారా చేయబడిన ఏదేని ఇతర శాసనము యొక్క నిబంధనల క్రింద అధిప్రమాణీకరణ సేవలను ప్రతిపాదించుటకు అనుమతించుట; లేదా

(ii) అధిప్రమాణీకరణను కోరు నిమిత్తము కేంద్ర ప్రభుత్వము ప్రాధికార సంస్థతో సంప్రదించి మరియు విహితపరచబడునట్టి విధముగా రాజ్యహితము దృష్ట్యా.

(5) అభ్యర్థించు వ్యక్తి లేక సంస్థ అధిప్రమాణీకరణ సమయంలో వాస్తవ ఆధార్ సంఖ్యను లేదా ప్రత్యామ్నాయ సారూప్య గుర్తింపును మాత్రమే ఉపయోగించుటకు అనుమతించబడునా అనే విషయాన్ని ప్రాధికార సంస్థ వినియమముల ద్వారా నిర్ణయించవలెను.

(6) ఉపపరిచ్ఛేదము (3) క్రింద ఆధార్ సంఖ్యాదారునిచే అధిప్రమాణీకరణ అభ్యర్థన ప్రతి అభ్యర్థించు వ్యక్తి లేక సంస్థ కొరకు చేయబడిన ప్రత్యామ్నాయ మరియు ఆచరణీయమైన గుర్తింపు మార్గముల విషయమును ఆధార్ సంఖ్యాదారునకు తెలియజేయవలెను మరియు అధిప్రమాణీకరణను పొందుటకు తిరస్కరించిన లేక చేయలేకపోయిన ఏదేని సేవను అతనికి నిరాకరించరాదు.

(7) పైన పేర్కొనబడిన నిబంధనలలో ఏమి ఉన్నప్పటికిని, పార్లమెంటుచే చేయబడిన శాసనము ద్వారా అట్టి అధిప్రమాణీకరణ కోరబడినపుడు మాత్రమే ఏదేని సేవకు ఆధార్ సంఖ్యాదారుని యొక్క తప్పనిసరి అధిప్రమాణీకరణ చేయవలెను.]

కొన్ని వర్గాలకు చెందిన వ్యక్తులకు ఆధార్ సంఖ్యను జారీచేయు నిమిత్తము ప్రత్యేకమైన చర్యలు.

5. ప్రాధికార సంస్థ, మహిళలు, బాలలు, వయోవృద్ధ పౌరులు, వైకల్యము కలిగిన వ్యక్తులు, నైపుణ్యములేని మరియు అవ్యవస్థీకృత పనివారలు, సంచార జన జాతులు లేదా ఏదేని శాశ్వత నివాస గృహము కలిగి ఉండనట్టి ఇతర వ్యక్తులకు మరియు వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి వైయక్తిక వ్యక్తుల యొక్క ఇతర వర్గాల వారికి ఆధార్ సంఖ్యను జారీ చేయుటకు ప్రత్యేకమైన చర్యలను చేపట్టవలెను.

నిశ్చితమైన సమాచారమును సదరు తేదీ వరకు సవరించుట.

6. ప్రాధికార సంస్థ, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో, ఆయా సమయములందు ఆధార్ సంఖ్యను కలిగి ఉన్న వ్యక్తులను, తమ యొక్క జనాభా సంబంధిత సమాచారము మరియు జీవ పరిమాణ సంబంధిత సమాచారములను సదరు తేదీ వరకు సవరించుకొనవలసిందని కోరవచ్చును. అందువలన కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానము వద్దగల తమ యొక్క సమాచారము ఖచ్చితమైనదిగా కొనసాగించుటకు వీలుంటుంది.

## అధ్యాయము - III

## అధిప్రమాణీకరణ

కొన్ని సబ్సిడీలు, లబ్ధులు మరియు సేవలు మొదలైనవాటిని పొందేందుకు ఆధార్ సంఖ్య రుజువు అవసరమగుట.

7. భారత సంచిత నిధి [1][లేదా రాజ్య సంచిత నిధి] నుండి చేసిన వ్యయము వలన లేదా అందలి భాగముగా సబ్సిడీ, లబ్ధి లేదా సేవను పొందేందుకు షరతుగా ఒక వైయక్తిక వ్యక్తి యొక్క గుర్తింపును ఖాయపరచేందుకు, కేంద్ర ప్రభుత్వము లేదా సందర్భానుసారము రాజ్య ప్రభుత్వము అట్టి వైయక్తిక వ్యక్తి ఆధార్ సంఖ్యను కలిగి ఉన్నట్లు అధిప్రమాణీకరణకు లోనుకావలెను లేదా ఆధార్ సంఖ్య పొంది ఉన్నట్లుగా రుజువును సమర్పించవలెను లేదా సదరు వైయక్తిక వ్యక్తి ఆధార్‌సంఖ్య ఒసగబడని యెడల ఆయన నమోదు చేసుకొనుటకు దరఖాస్తు దాఖలు చేయవలసిఉంటుంది:

అయితే, ఒక వైయక్తిక వ్యక్తికి ఆధార్ సంఖ్య ఒసగబడని యెడల ఆ వైయక్తిక వ్యక్తికి సబ్సిడీ, లబ్ధి లేదా సేవను పొందేందుకు గుర్తింపు కొరకు ప్రత్యామ్నాయ మరియు ఆచరణీయ మార్గము సమకూర్చవలెను.

ఆధార్ సంఖ్య యొక్క అధిప్రమాణీకరణ.

8. (1) ప్రాధికారసంస్థ, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి షరతులకు అధ్యధీనమై మరియు అట్టి రుసుముల చెల్లింపుపై మరియు అట్టి రీతిలో ఆధార్‌సంఖ్యాదారుని యొక్క ఆధార్ సంఖ్యను, అతని జీవపరిమాణ సంబంధిత సమాచారము మరియు జనాభా సంబంధిత సమాచారముతో ఏదేని అభ్యర్థించు సంస్థ లేదా వ్యక్తిచే సమర్పించబడినపుడు అధిప్రమాణీకరణను నిర్వహించవలెను.

(2) అభ్యర్థించు సంస్థ లేదా వ్యక్తి, -

(ఎ) ఈ చట్టములో ఇతర విధముగా సమకూర్చబడిననే తప్ప, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో అధిప్రమాణీకరణ నిమిత్తము, వైయక్తిక వ్యక్తి [2][లేదా బిడ్డ విషయములో అతని యొక్క తల్లిదండ్రులు లేదా సంరక్షకుని సమ్మతిని పొందినపుడు] వారి యొక్క గుర్తింపు సమాచారమును సేకరించుటకు పూర్వము వారి యొక్క అంగీకారమును పొందవలెను; మరియు

(బి) ఒక వైయక్తిక వ్యక్తి యొక్క గుర్తింపు సమాచారము, అధిప్రమాణీకరణ నిమిత్తము, కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానమునకు సమర్పించుటకు మాత్రమే ఉపయోగించబడుతుందని సదరు వ్యక్తికి నిశ్చయము కలిగించవలెను.

[2][అయితే, అభ్యర్థించు వ్యక్తి లేక సంస్థ అనారోగ్యము, గాయము లేదా వయోభారము వలన అశక్తత, ఇతర విధమైన లేదా ఏదేని సాంకేతిక లేదా ఇతర కారణముల వలన అధిప్రమాణీకరణ చేయుటలో విఫలమైనపుడు అట్టి ప్రత్యామ్నాయ మరియు ఆచరణీయ మార్గముల ద్వారా, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి విధముగా వైయక్తిక వ్యక్తి యొక్క గుర్తింపును సమకూర్చవలెను.]

(3) అభ్యర్థించు సంస్థ లేదా వ్యక్తి, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో అధిప్రమాణీకరణ కొరకు తన [2][లేదా బిడ్డ విషయములో అతని తల్లిదండ్రులు లేదా సంరక్షకుని] గుర్తింపు సమాచారమును సమర్పించు వైయక్తిక వ్యక్తికి, దాని విషయంలో ఈ క్రింది వివరములను తెలియజేయవలెను, అవేవనగా:-

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా, పరిచ్ఛేదము 7 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టము ద్వారా, పరిచ్ఛేదము 8 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

(ఎ) అధిప్రమాణీకరణపై పాలుపంచుకొనబడు సమాచారము యొక్క స్వభావము;

(బి) అధిప్రమాణీకరణ సమయంలో స్వీకరించిన సమాచారము యొక్క ఉపయోగములను, అభ్యర్థించు సంస్థ లేదా వ్యక్తి కోరవచ్చును; మరియు

(సి) అభ్యర్థించు సంస్థ లేదా వ్యక్తికి గుర్తింపు సమాచారమును సమకూర్చుటకు ప్రత్యామ్నాయములు.

(4) ఏదేని ప్రధాన జీవ పరిమాణ సంబంధిత సమాచారమును మినహాయించి, అట్టి గుర్తింపు సమాచారమును పాలుపంచుకొనునపుడు, అధిప్రమాణీకరణ ప్రశ్నలకు, అనుకూలంగా, వ్యతిరేకంగా లేదా ఏదేని ఇతర సముచిత సమాధానముగా ప్రాధికార సంస్థ స్పందించవలెను.

ఆధార్ సంఖ్య యొక్క సత్యాపన ఆఫ్‌లైను ద్వారా జరుపుట.

[1][8ఏ. (1) ఆధార్ సంఖ్యాదారుని యొక్క ప్రతి ఆఫ్‌లైను సత్యాపన ఈ పరిచ్ఛేదపు నిబంధనలననుసరించి నిర్వహించబడవలెను.

(2) ఆఫ్‌లైను సత్యాపనను కోరు ప్రతి సంస్థ-

(ఎ) ఆఫ్‌లైను సత్యాపన నెరవేర్చుటకు ముందుగా వైయక్తిక వ్యక్తి యొక్క సమ్మతిని పొందవలెను, లేదా బిడ్డ విషయములో అతని తల్లిదండ్రుల లేదా సంరక్షకుని యొక్క సమ్మతిని వినియమములచే నిర్దిష్టపరచబడునట్టి రీతిలో పొందవలసి ఉంటుంది; మరియు

(బి) ఆఫ్‌లైను సత్యాపన కొరకు వైయక్తిక వ్యక్తి నుండి సేకరించిన జనాభా సంబంధమైన సమాచారము లేదా ఏదేని ఇతర సమాచారమును కేవలం అట్టి సత్యాపన చేయు నిమిత్తము ఉపయోగించవలెనని నిశ్చయపర్చవలెను.

(3) ఆఫ్‌లైను సత్యాపనను కోరు సంస్థ, అందు నిమిత్తమైన వైయక్తిక వ్యక్తికి లేదా బిడ్డ విషయములో అతని తల్లిదండ్రులకు లేదా సంరక్షకునికి సదరు సత్యాపనకు సంబంధించిన ఈ క్రింది వివరములను వినియమములచే నిర్దిష్టపరచబడునట్టి రీతిలో తెలియజేయవలెను, అవేవనగా:-

(ఎ) ఆఫ్‌లైను సత్యాపనలో పంచుకొనబడునట్టి సమాచారము యొక్క స్వభావము;

(బి) ఆఫ్‌లైను సత్యాపన సమయంలో స్వీకరించిన సమాచారము ఏ ఉపయోగములకు సదరు ఆఫ్‌లైను సత్యాపనను కోరునట్టి వ్యక్తి లేక సంస్థ ఉపయోగించునో ఆ ఉపయోగములు తమ వద్దనే ఉంచుకొనవచ్చును; మరియు

(సి) అభ్యర్థించబడిన సమాచారము కొరకు ఏదేని ప్రత్యామ్నాయములు ఉన్నట్లయితే వాటి సమర్పణ.

(4) ఆఫ్‌లైను సత్యాపనను కోరు సంస్థ, ఈ క్రింది వాటిని గురించి చేయరాదు-

(ఎ) ఆధార్ సంఖ్యాదారుని అధిప్రమాణీకరణకు అధ్యధీనమై;

(బి) ఆధార్ సంఖ్య లేదా జీవపరిమాణ సంబంధిత సమాచారపు సేకరణ, ఉపయోగము లేదా నిల్వను ఎవరేని వైయక్తిక వ్యక్తి యొక్క ఏదేని ప్రయోజనము కొరకు వినియోగించరాదు;

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా, పరిచ్ఛేదము 9 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

(సి) వినియమములచే నిర్దిష్టపరచబడునట్టి విధముగా దానిపై ఏదేని ఉత్తర దాయిత్వమునకు విరుద్ధముగా ఏ చర్యయు తీసుకొనరాదు.]

**పౌరసత్వము లేదా నివాసము మొదలైన వాటికి ఆధార్ సంఖ్య సాక్ష్యముగా ఉండరాదు.**

9. ఆధార్ సంఖ్యాదారుని విషయములో, పౌరసత్వము లేదా నివాసమునకు సంబంధించి ఆధార్ సంఖ్య లేదా దాని యొక్క అధిప్రమాణీకరణ స్వయంగా ఎట్టి హక్కు లేదా దాని యొక్క రుజువు ఏ విధముగాను ఉపయోగపడదు.

**కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానము.**

10. కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానమును స్థాపించి మరియు వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి ఏవేని ఇతర కృత్యములను నిర్వర్తించుటకు దానిని నిర్వహించేందుకు ప్రాధికార సంస్థ ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తి లేక సంస్థలను నియోగించవచ్చును.

## అధ్యాయము – IV

## భారత ఏకైక గుర్తింపు ప్రాధికార సంస్థ

**ప్రాధికార సంస్థ స్థాపన.**

11. (1) కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా, భారత ఏకైక గుర్తింపు ప్రాధికార సంస్థ అని పిలువబడే ఒక ప్రాధికార సంస్థను స్థాపించవలెను. అది నమోదుచేసుకొను మరియు అధిప్రమాణీకరణ ప్రక్రియలకు బాధ్యత వహించుటకు మరియు ఈ చట్టము క్రింద దానికి ఒసగబడినట్టి ఇతర కృత్యములను నిర్వర్తించును.

(2) సదరు ప్రాధికార సంస్థ, పైన పేర్కొనబడిన నామముతో నిగమిత నికాయముగా ఉండి, శాశ్వత ఉత్తరాధికారముతో మరియు ఉమ్మడి మోహరును కలిగి ఉండి సదరు నామముతో ఈ చట్టపు నిబంధనలకు అధ్యధీనమై, స్థిరచరాస్తులను ఆర్జించి, కలిగి ఉండి మరియు వ్యయనముచేయుటకు మరియు కాంట్రాక్టు చేసుకొనుటకు అధికారమును కలిగి ఉండును మరియు సదరు నామముతో దావాలు వేయవచ్చును మరియు వేయబడవచ్చును.

(3) ప్రాధికార సంస్థ యొక్క ప్రధాన కార్యస్థానము న్యూఢిల్లీలో ఉండవలెను.

(4) ప్రాధికార సంస్థ, కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వానుమోదముతో, భారతదేశములోని ఇతర ప్రదేశములందు తన కార్యాలయములను స్థాపించవచ్చును.

**ప్రాధికార సంస్థ యొక్క సంరచన.**

12. ప్రాధికార సంస్థ, కేంద్ర ప్రభుత్వముచే పాక్షిక కాలావధి లేదా పూర్తికాలిక ప్రాతిపదికపై నియమించబడునట్టి ఒక ఛైర్‌పర్సన్, ఇద్దరు పాక్షిక కాలావధి సభ్యులు కలిగి ఉండవలెను మరియు ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రాధికార సంస్థ యొక్క సభ్యకార్యదర్శిగా ఉండవలెను.

**ప్రాధికార సంస్థ యొక్క ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల యొక్క నియామకము కొరకు అర్హతలు.**

13. ప్రాధికార సంస్థ యొక్క ఛైర్‌పర్సన్ మరియు సభ్యులు చిత్తశుద్ధిని మరియు సామర్థ్యమును కలిగిఉండి, సాంకేతిక, పాలన, న్యాయ, అభివృద్ధి, ఆర్థిక, విత్తీయ యాజమాన్యము, ప్రజావ్యవహారములు లేదా పరిపాలన విషయములకు సంబంధించి, కనీసము పది సంవత్సరముల అనుభవము మరియు పరిజ్ఞానము కలిగిన వ్యక్తులై ఉండవలెను.

**ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల యొక్క పదవీ కాలావధి మరియు ఇతర సేవా షరతులు.**

14. (1) ఈ చట్టము క్రింద నియమించబడిన ఛైర్‌పర్సన్ మరియు సభ్యులు, వారు పదవిని స్వీకరించిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధిపాటు పదవిని కలిగి ఉందురు. మరియు వారు పునర్ నియామకమునకు అర్హులై ఉందురు:

అయితే, ఛైర్‌పర్సన్ లేదా సభ్యుడు అరవై ఐదు సంవత్సరముల వయస్సు నిండిన మీదట ఏ వ్యక్తియు పదవిని కలిగి ఉండరాదు.

(2) విహితపరచబడునట్టి ప్రాధికారి సమక్షమున అట్టి రీతిలో మరియు అట్టి ప్రరూపములో ఛైర్‌పర్సన్ మరియు ప్రతి సభ్యుడు పదవిలో ప్రవేశించుటకు ముందు పదవీస్వీకార మరియు రహస్య పాలనా ప్రమాణము చేయవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికిని, ఛైర్‌పర్సన్ లేదా సభ్యుడు,-

(ఏ) ముప్పది దినములకు తక్కువ కానట్టి వ్రాతపూర్వకమైన నోటీసును కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించుట ద్వారా తన పదవిని విడిచిపెట్టవచ్చును; లేదా

(బి) 15వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి తన పదవి నుండి తొలగించబడవచ్చును.

(4) ఛైర్‌పర్సన్ యొక్క జీతములు మరియు చెల్లించదగు భత్యములు మరియు వారియొక్క ఇతర సేవా షరతులు మరియు పాక్షిక కాలావధి సభ్యులకు చెల్లించదగు భత్యములు లేక ప్రతి మూల్యములు విహితపరచబడునట్టి విధముగా ఉండవలెను.

15. (1) ఈ క్రింది సందర్భములలో కేంద్ర ప్రభుత్వము ఛైర్‌పర్సన్ లేదా సభ్యుని పదవి నుండి తొలగించవచ్చును, ఎవరైతే- ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల తొలగింపు.

(ఏ) అనునుక్త దివాలాదారుగా ఉన్న లేదా ఏ సమయమందైనను అట్లు న్యాయ నిర్ణయము చేయబడినపుడు;

(బి) ఛైర్‌పర్సన్‌గా లేదా సందర్భానుసారం సభ్యునిగా వ్యవహరించుటకు శారీరకముగా లేదా మానసికముగా అసమర్థుడైనపుడు;

(సి) కేంద్ర ప్రభుత్వము యొక్క అభిప్రాయములో నీతి బాహ్యతతో కూడిన అపరాధమునకు దోషస్థాపన చేయబడినపుడు;

(డి) ఛైర్‌పర్సన్‌గా లేదా సందర్భానుసారం సభ్యునిగా తన కృత్యములను నిర్వర్తించుటలో పక్షపాత వైఖరితో వ్యవహరించగల అట్టి విత్తీయ లేదా ఇతర హితమును ఆర్జించినపుడు; లేదా

(ఇ) అతను పదవిలో కొనసాగుటవలన, ప్రజాహితమునకు హాని వాటిల్ల గల [illegible] పరిస్థితి ఏర్పడగలదని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినపుడు.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి), ఖండము (డి) లేదా ఖండము (ఇ) క్రింద ఛైర్‌పర్సన్ లేదా సభ్యుని, ఆకర్ణించుకొనుటకు అయనకు సబబైన అవకాశము నిచ్చిననేతప్ప, తొలగించరాదు.

16. ఏదేని కారణము వలన పదవిని విరమించిన ఛైర్‌పర్సన్ లేదా సభ్యుడు, కేంద్ర ప్రభుత్వ పూర్వానుమోదము లేకుండా,- పదవిని విరమించిన తరువాత ఛైర్‌పర్సన్ లేదా సభ్యుల నియామకముపై నిర్బంధనలు.

(ఎ) ఛైర్‌పర్సన్ లేదా సందర్భానుసారముగా సభ్యునిగా పనిచేసిన సమయములో, ప్రత్యక్షంగానైనను లేక పరోక్షంగానైనను, పదవి నుండి విరమించిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధిపాటు, ఏదేని వ్యవస్థ, కంపెనీ లేదా ప్రాధికారిచే చేయబడిన ఏదేని పనితో లేదా కుదుర్చుకున్న కాంట్రాక్టుతో సహసంబంధము కలిగిఉన్న ఏదేని ఇతర సంస్థ, ఏదేని ఉపాధిని, లేక దాని యాజమాన్యంతో సంబంధము కలిగి ఉన్న దానిని అంగీకరించరాదు.

2013లోని 18వది.

ఈ ఖండములో ఉన్నదేదియు కేంద్ర ప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వము లేదా స్థానిక ప్రాధికార సంస్థ క్రింద లేదా ఏదేని కేంద్ర లేదా రాజ్య లేదా ప్రావిన్షియల్ చట్టము క్రింద స్థాపించబడిన ఏదేని శాసనిక ప్రాధికార సంస్థతో లేదా కార్పొరేషనులోని లేదా కంపెనీల చట్టము, 2013 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (45)లో నిర్వచించబడినట్లుగా ప్రభుత్వ కంపెనీలోని ఏదేని ఉపాధికి వర్తించదు.

(బి) ఎవరేని వ్యక్తి కొరకు లేదా ఏదేని నిర్దిష్టమైన ప్రొసీడింగు లేదా లావాదేవీ లేదా సంప్రదింపునకు కేసుకు సంబంధించి వ్యవస్థ తరపున లేదా ప్రాధికార సంస్థకు పక్షకారుగా ఉన్న సందర్భములో ఛైర్‌పర్సన్ లేదా అట్టి సభ్యుడు తమ పదవులను విరమించుటకు పూర్వము ప్రాధికార సంస్థకు పని చేయరాదు లేదా సలహాను సమకూర్చరాదు.

(సి) ఛైర్‌పర్సన్ లేదా సభ్యుని హోదాలో పొందినట్టి మరియు ప్రజలకు లభించని లేదా వారికి లభింపజేయుటకు వీలుకానట్టి ఏదేని సమాచారమును లేదా ఎవరేని వ్యక్తికి సమకూర్చరాదు లేదా సలహాను ఇవ్వరాదు.

(డి) తాను పదవిలో ఉన్న ఆఖరి దినమునుండి మూడు సంవత్సరముల కాలావధి పాటు సేవా కాంట్రాక్టులో ప్రవేశించరాదు. డైరెక్టర్ల బోర్డులోని నియామకమును అంగీకరించరాదు మరియు తన పదవీ కాలంలో సంస్థతో ప్రత్యక్షముగాను మరియు ముఖ్యమైన అధికారిక వ్యవహారములందు ఉపాధికొరకైన ప్రతిపాదనను అంగీకరించరాదు.

ఛైర్‌పర్సన్ కృత్యములు.

17. ఛైర్‌పర్సన్ ప్రాధికార సంస్థ యొక్క సమావేశములకు అధ్యక్షత వహించవలెను మరియు ఈ చట్టపు నిబంధనలకు భంగము కలుగకుండా విహితపరచబడునట్టి ప్రాధికార సంస్థ యొక్క ఇతర అధికారములను వినియోగించవలెను మరియు అట్టి కృత్యములను నిర్వర్తించవలెను.

ముఖ్య కార్యనిర్వహణ అధికారి.

18. (1) కేంద్ర ప్రభుత్వముచే నియమించబడునట్టియు భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి హోదాకు తక్కువ కానట్టి అధికారి సంస్థకు ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా ఉండవలెను.

(2) ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ప్రాధికార సంస్థకు శాసనిక ప్రతినిధిగా ఉండవలెను మరియు ఈ క్రింది వాటికి బాధ్యత వహించవలెను,-

(ఎ) ప్రాధికార సంస్థ యొక్క దైనందిన పరిపాలనకు;

(బి) ప్రాధికార సంస్థ అవలంబించిన కార్యక్రమ పనులను మరియు నిర్ణయములను అమలుపరచుటకు;

(సి) ప్రాధికార సంస్థ యొక్క నిర్ణయములను మరియు కార్యక్రమ పనుల కొరకు ప్రతిపాదనలను రూపొందించుటకు;

(డి) ప్రాధికార సంస్థ యొక్క ఆదాయ మరియు వ్యయముల వివరణలను తయారుచేయుట మరియు బడ్జెటును నిర్వహించుటకు; మరియు

(ఇ) వినియమముల ద్వారా విహితపరచబడునట్టి ఇతర కృత్యములను నిర్వర్తించవలెను లేదా అట్టి అధికారములను వినియోగించవలెను.

(3) ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రతి సంవత్సరము ఈ క్రింది వాటిని ఆమోదము కొరకు ప్రాధికార సంస్థకు సమర్పించవలెను,-

(ఎ) గత సంవత్సరపు, ప్రాధికార సంస్థ యొక్క అన్ని కార్యకలాపాలకు వర్తించునట్టి సాధారణ నివేదిక;

(బి) పని యొక్క కార్యక్రమములు;

(సి) గత సంవత్సరపు వార్షిక లెక్కలు; మరియు

(డి) రాబోవు సంవత్సరము యొక్క బడ్జెటు;

(4) ముఖ్యకార్య నిర్వహణ అధికారి, ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగులపై పరిపాలన నియంత్రణను కలిగి ఉండవలెను.

ప్రాధికార సంస్థ యొక్క సమావేశములు.

19. (1) ప్రాధికార సంస్థ, నిర్దిష్టపరచబడిన వినియమముల ద్వారా కోరముతో సహా సమావేశములందు కార్యకలాపములను జరుపు విషయములో ప్రక్రియా నియమావళిని పాటిస్తూ, అట్టి సమయములు మరియు ప్రదేశములందు సమావేశము కావలెను.

(2) ఛైర్‌పర్సన్, లేదా ఏదేని కారణము వలన అతను ప్రాధికార సంస్థ యొక్క సమావేశమునకు హాజరు కాలేకపోయిన యెడల, అత్యంత సీనియరు సభ్యుడు ఆ ప్రాధికార సంస్థ సమావేశమునకు అధ్యక్షత వహించవలెను.

(3) ప్రాధికార సంస్థ యొక్క ఏదేని సమావేశము సమక్షమున పరిశీలనకు చేపట్టబడు అన్ని ప్రశ్నలను, సదరు సమావేశమునకు హాజరై మరియు ఓటు వేసిన మెజారిటీ సభ్యుల ఓట్ల ద్వారా నిర్ణయించబడవలెను మరియు ఓట్లు సమానముగా వచ్చిన యెడల ఛైర్‌పర్సన్ లేదా అతను హాజరుకాని పక్షములో సమావేశమునకు అధ్యక్షతవహించు సభ్యుడు నిర్ణాయక ఓటును కలిగి ఉండవలెను.

(4) ప్రాధికార సంస్థ యొక్క అన్ని నిర్ణయములు ఛైర్‌పర్సన్ లేదా ఎవరేని ఇతర సభ్యుడు లేదా ఈ విషయములో ప్రాధికారసంస్థచే ప్రాధికారమీయబడిన సభ్యకార్యదర్శిచే సంతకము చేయబడవలెను.

(5) ఎవరేని సభ్యుడు, ఒక కంపెనీ డైరెక్టరైనపుడు మరియు అట్టి డైరెక్టరుగా ప్రాధికార సంస్థ యొక్క సమావేశములో పరిశీలనకు వచ్చు విషయవస్తువులో ఏదేని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఏ రీతిగానైనను ద్రవ్య సంబంధమైన హితమును కలిగి ఉన్నపుడు అట్టి పరిస్థితులు తనకు తెలిసిన వెంటనే, అట్టి సమావేశములో తన హితము యొక్క స్వభావమును వెల్లడిచేసి మరియు ప్రాధికార సంస్థ యొక్క ప్రొసీడింగులలో అట్టి వెల్లడిని రికార్డు చేయించవలెను. ఆ విషయమును గురించి, ప్రాధికార సంస్థ యొక్క ఏదేని సమాలోచన లేదా నిర్ణయమునందు తాను పాల్గొనరాదు.

ఖాళీలు, మొదలైనవి ప్రాధికార సంస్థ యొక్క ప్రొసీడింగుల శాసన మాన్యతను కోల్పోకుండుట.

20. ఈ క్రింది కారణము మాత్రముననే ప్రాధికార సంస్థ యొక్క ఏ చర్యయు లేదా ప్రొసీడింగు శాసనమాన్యతను కోల్పోరాదు,-

(ఎ) ప్రాధికార సంస్థ యొక్క ఏర్పాటులో ఏదేని ఖాళీ లేదా లోపము వలన;

(బి) ప్రాధికార సంస్థ యొక్క ఛైర్‌పర్సన్ లేదా సభ్యుని నియామకములో ఏదేని లోపము వలన; లేదా

(సి) కేసు యోగ్యతలకు భంగము వాటిల్లకుండా ప్రాధికార సంస్థ యొక్క ప్రక్రియలో ఏదేని క్రమరాహిత్యము వలన.

[1][ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగులు.

21. (1) ప్రాధికార సంస్థ, ఈ చట్టము క్రింది తన కృత్యములను నిర్వర్తించు నిమిత్తము ఆవశ్యకమగునట్టి అధికారులను మరియు ఉద్యోగులను నియమించుకొనవలెను.

(2) ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఉద్యోగులకు చెల్లించదగు వేతనములు మరియు భత్యములు మరియు వారి ఇతర సేవా షరతులు వినియమములచే నిర్దిష్టపరచబడునట్టి విధముగా ఉండవలెను.]

ప్రాధికార సంస్థ యొక్క ఆస్తులు, దాయిత్వముల యొక్క అంతరణ.

22. ప్రాధికార సంస్థ ఏర్పాటు చేయబడిన మీదట మరియు అప్పటి నుండి,-

(ఎ) 2009 జనవరి 28వ తేదీగల ప్లానింగు కమీషను నెం. ఏ-43011/02/2009 పరిపాలన-I లోని భారత ప్రభుత్వము యొక్క అధిసూచన ద్వారా స్థాపించబడినట్టి, భారత ఏకైక గుర్తింపు ప్రాధికార సంస్థ యొక్క ఆస్తులు మరియు దాయిత్వములన్నియు ప్రాధికార సంస్థకు అంతరణచేయబడి, అందు నిహితము కావలెను.

<u>వివరణ</u> : భారత ఏకైక గుర్తింపు ప్రాధికార సంస్థ యొక్క అన్ని ఆస్తులలో అన్ని హక్కులు మరియు అధికారములు, ప్రత్యేకంగా నగదు నిల్వలు, డిపాజిట్లతో సహా చర లేదా స్థిరాస్తులన్నియు మరియు సదరు సంస్థ స్వాధీనములో గల అన్ని ఆస్తులవల్ల ఉత్పన్నమయ్యే అన్ని ఇతర హితములు మరియు హక్కులు మరియు ఖాతా పుస్తకములు మరియు వాటికి సంబంధించిన ఇతర దస్తావేజులు మరియు అన్ని ఏ రకమునకు సంబంధించినవైనను ఋణములు మరియు బాధ్యతలతో సహా దాయిత్వములు చేరియుండును;

(బి) ఖండము (ఎ) యొక్క నిబంధనలకు భంగము వాటిల్లకుండా, నమోదు చేసుకొను సమయములో సేకరించిన దత్తాంశము మరియు సమాచారము అంతయు, అధిప్రమాణీకరించబడిన అన్ని వివరములు చేసిన ఋణములు బాధ్యతలు మరియు దాయిత్వములు భారత ఏకైక గుర్తింపు ప్రాధికార సంస్థ ద్వారా, దానితో లేదా దాని కొరకు ఆ దినమునకు అవ్యవహిత పూర్వము కుదుర్చుకొనిన అన్ని కాంట్రాక్టులు మరియు అన్ని విషయములు సదరు సంస్థ ప్రయోజనము కొరకు లేదా దానికి సంబంధించి, ప్రాధికార సంస్థ ద్వారా చేయబడిన, దానితో లేదా దాని కొరకు చేయబడినవిగా భావించబడవలెను.

(సి) ఆ దినమునకు అవ్యవహిత పూర్వము సదరు భారత ఏకైక గుర్తింపు ప్రాధికార సంస్థకు రావలసి ఉన్న అన్ని సైకములు, ప్రాధికార సంస్థకు రావలసిన వాటిగా భావించబడవలెను; మరియు

(డి) ఆ దినమునకు అవ్యవహిత పూర్వము అట్టి భారత ఏకైక గుర్తింపు ప్రాధికార సంస్థ ద్వారా దానిపై ప్రారంభించబడిన లేదా ప్రారంభించబడదగు అన్ని దావాలు మరియు ఇతర శాసనిక చర్యలు, ప్రాధికార సంస్థ ద్వారా లేదా దానిపై ప్రారంభించబడవలెను లేదా కొనసాగించబడవలెను.

1. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 10, పరిచ్ఛేదము 21 కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

23. (1) ఈ చట్టము క్రింద వైయక్తిక వ్యక్తులకు ఆధార్ సంఖ్యలు జారీచేయు నిమిత్తము విధానాన్ని, ప్రక్రియను మరియు పద్ధతులను ప్రాధికార సంస్థ అభివృద్ధి చేయవలెను.

ప్రాధికార సంస్థ యొక్క అధికారములు మరియు కృత్యములు.

(2) ఉపపరిచ్ఛేదము (1) నకు భంగము వాటిల్లకుండా, ఇతర విషయములతో పాటు ప్రాధికార సంస్థ యొక్క అధికారములు మరియు కృత్యములలో ఈ క్రిందివి చేరి యుండును,-

(ఎ) వినియమముల ద్వారా నిర్దిష్టపరచుచూ నమోదు చేసుకునేందుకు అవశ్యకమైన జనాభా సంబంధిత సమాచారము మరియు జీవ పరిమాణ సంబంధిత సమాచారము మరియు వాటి సేకరణ మరియు సరిచూచు ప్రక్రియలు;

(బి) వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో ఆధార్ సంఖ్యను పొందగోరే ఎవరేని వైయక్తిక వ్యక్తి నుండి జనాభా సంబంధిత సమాచారము మరియు జీవ పరిమాణ సంబంధిత సమాచారమును సేకరించుట;

(సి) కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానమును నిర్వహించుటకు ఒకటి లేదా అంతకంటె ఎక్కువ వ్యక్తులను లేక సంస్థలను నియమించుట;

(డి) వైయక్తిక వ్యక్తులకు ఆధార్ సంఖ్యలను ఉత్పాదించుట మరియు కేటాయించుట;

(ఇ) ఆధార్ సంఖ్యల అధిప్రమాణీకరణను నిర్వర్తించుట;

(ఎఫ్) వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములోని వైయక్తిక వ్యక్తుల సమాచారమును నిర్వహించుట మరియు సదరు తేదీ వరకు నవీకరించుట;

(జి) వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో ఒక ఆధార్ సంఖ్యను మరియు దానికి సంబంధించిన సమాచారమును వదిలివేయుట మరియు దాని అమలును చైతన్య రహితముచేయుట;

(హెచ్) అనేక సబ్సీడీలు, లబ్ధులు, సేవలు సమకూర్చు లేదా ఉపయోగించు నిమిత్తము మరియు ఇతర ప్రయోజనముల కొరకు ఏ ఆధార్ సంఖ్యలు ఉపయోగించబడినవో ఆ ఆధార్ సంఖ్యలు ఉపయోగించు రీతిని నిర్దిష్టపరచుట;

(ఐ) రిజిస్ట్రార్లు, నమోదుచేసుకొను ఏజెన్సీలు మరియు సేవలు సమకూర్చు వారియొక్క నియామకము మరియు వాటి యొక్క నియామకముల ప్రతిసంహరణ కొరకు వినియమముల ద్వారా షరతులు మరియు నిబంధనలను నిర్దిష్టపరచుట;

(జె) కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానము స్థాపన, ప్రవర్తితము మరియు నిర్వహణ;

(కె) ఈ చట్టపు నిబంధనలకు అధ్యధీనమై ఆధార్ సంఖ్యాదారుల యొక్క సమాచారమును, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో పంచుకొనుట;

(ఎల్) ఈ చట్టము క్రింద నియమించబడిన కేంద్ర గుర్తింపు దత్తాంశమును పదిలపరచు స్థానము, రిజిస్ట్రార్లు, నమోదుచేసుకొను ఏజెన్సీలు మరియు ఇతర ఏజెన్సీల కొరకు ఈ చట్టపు ప్రయోజనము నిమిత్తము తనిఖీలు, విచారణలు నిర్వహించుట మరియు అడిటు క్రియా కలాపముల కొరకు సమాచారము మరియు రికార్డులను కోరుట;

(ఎమ్) దత్తాంశ నిర్వహణ, భద్రతా శిష్టాచార నియమావళి మరియు ఈ చట్టము క్రింది ఇతర సాంకేతిక సంరక్షణలకు సంబంధించిన వివిధ ప్రక్రియలను వినియమముల ద్వారా నిర్దిష్టపరచుట;

(ఎన్) ప్రస్తుతము ఆధార్ సంఖ్యాదారులకు, కొత్త ఆధార్ సంఖ్యను జారీ చేసేందుకు షరతులు మరియు ప్రక్రియలను వినియమముల ద్వారా నిర్దిష్ట పరచుట;

(ఓ) వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో ఈ చట్టము క్రింద వారిచే సమకూర్చబడిన సేవలకు అట్టి రుసుములు విధించి మరియు వసూలుచేయుట లేదా అట్టి రుసుములు వసూలు చేయుటకు రిజిస్ట్రార్లు, నమోదుచేసుకొను ఏజెన్సీలు లేదా ఇతర సేవలు సమకూర్చువారికి ప్రాధికారమిచ్చుట;

(పి) ఈ చట్టపు ప్రయోజనముల కొరకు తన కృత్యములను నిర్వర్తించుటలో ప్రాధికార సంస్థకు సహాయమును అందజేయుటకు అవసరమగునట్టి కమిటీలను నియమించుట;

(క్యు) సముచితమైన యంత్రాంగము ద్వారా ఆధార్ సంఖ్యల ఉపయోగముతో సహా జీవ పరిమాణ సంబంధమైన మరియు సంబంధిత రంగాలలో పురోభివృద్ధిని సాధించటానికి పరిశోధన మరియు అభివృద్ధిని పెంపొందించుటకు;

(ఆర్) రిజిస్ట్రార్లు, నమోదుచేసుకొను ఏజెన్సీలు మరియు ఇతర సేవలు సమకూర్చు వారి కొరకు విధాన నిర్ణయములు మరియు ఆచరణ సాధ్యములను వినియమముల ద్వారా నిర్దిష్టపరచుట మరియు రూపొందించుట;

(ఎస్) వైయక్తిక వ్యక్తులు, రిజిస్ట్రార్లు, నమోదుచేసుకొను ఏజెన్సీలు మరియు ఇతర సేవలు సమకూర్చు వారి యొక్క వ్యధలను నివారించేందుకు సౌలభ్య కేంద్రములు మరియు వ్యధల నివారణ యంత్రాంగమును ఏర్పాటు చేయుట;

(టి) విహితపరచబడునట్టి ఇతర అధికారములు మరియు కృత్యములు.

(3) ప్రాధికార సంస్థ, ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తం అవసరమగునట్టి ఈ క్రింది చర్యలు చేపట్టవలెను,-

(ఎ) వైయక్తిక వ్యక్తులకు ఆధార్ సంఖ్యలు అందజేయుటకు లేదా వాటి అధిప్రమాణీకరణను నిర్వర్తించుటకుగాను సమాచారమును సేకరించుట, నిల్వచేయుట, భద్రపరచుట లేదా ప్రాసెసు చేయుటకు సంబంధించిన ఏవేని కృత్యములను నిర్వర్తించు నిమిత్తము, కేంద్రప్రభుత్వము లేదా రాజ్య ప్రభుత్వములు లేదా సంఘ రాజ్యక్షేత్రములు లేదా ఇతర ఏజెన్సీలతో, అవగాహనా జ్ఞాపన పత్రం లేదా సందర్భానుసారం కరారును కుదుర్చుకొన వచ్చును;

(బి) అధిసూచన ద్వారా అట్టి సంఖ్యలో రిజిస్ట్రార్లను నియమించుట, సమాచారమును సేకరించు, నిల్వచేయు, భద్రపరచు, ప్రాసెస్‌చేయు నిమిత్తము లేదా అధిప్రమాణీకరణచేయు లేదా దానికి సంబంధించిన ఇతర కృత్యములను నిర్వర్తించుటకు అట్టి ఏజెన్సీలను నియోగించి మరియు వాటికి అందునిమిత్తము ప్రాధికారమొసగవలెను.

(4) ప్రాధికార సంస్థ, ఈ చట్టము క్రింద తన కృత్యములను సమర్థవంతముగా నిర్వర్తించు నిమిత్తము, కాంట్రాక్టు ద్వారా నిర్దిష్టపరచబడునట్టి భత్యములు లేదా ప్రతి మూల్యములు మరియు నిబంధనలు మరియు షరతుల క్రింద అవసరమైనట్టి సంప్రదింపుదారులు, సలహాదారులు మరియు ఇతర వ్యక్తులను నియోగించుకొనవచ్చును.

[1][23ఏ. (1) ప్రాధికార సంస్థ, ఈ చట్టము లేదా అందు చేయబడిన నియమములు లేదా వినియమముల క్రింద తన కృత్యములను నిర్వర్తించు నిమిత్తము, తాను అవసరమని భావించునట్టి ఆదేశములను ఆయా సమయములందు ఆధార్ జీవావరణ వ్యవస్థలోని ఏదేని సంస్థకు ఉత్తరువు ద్వారా అట్టి ఆదేశములను జారీచేయవచ్చును. ఆదేశములను జారీ చేయుటకు ప్రాధికార సంస్థ యొక్క అధికారము.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద జారీచేయబడిన ప్రతి ఆదేశమును ఆధార్ జీవావరణ వ్యవస్థలోని ఏ వ్యక్తి లేక సంస్థకు అట్టి ఆదేశములు జారీ చేయబడినవో ఆ వ్యక్తి లేక సంస్థ తప్పనిసరిగా పాటించుటకు బద్ధమై ఉండవలెను.]

## అధ్యాయము - V

## అనుదానములు, లెక్కలు మరియు ఆడిటు మరియు వార్షిక నివేదిక

24. కేంద్ర ప్రభుత్వము ఈ విషయంలో శాసనము ద్వారా తగురీతిగా వినియోజనము చేయబడిన తరువాత, పార్లమెంటు ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము, ప్రాధికార సంస్థ వినియోగము కొరకు, తాను ఉచితమని భావించునట్టి మొత్తముల యొక్క అనుదానములను సమకూర్చవచ్చును. కేంద్ర ప్రభుత్వము ద్వారా అనుదానములు.

[2][25.(1) భారత గుర్తింపు ప్రాధికార సంస్థ నిధి అని పిలువబడే ఒక నిధి ఏర్పాటు చేయబడవలెను. దానికి ఈ క్రింది వాటిని జమ చేయవలెను- నిధి.

(ఏ) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థచే స్వీకరించబడిన అన్ని అనుదానములు, రుసుములు మరియు ఛార్జీలు; మరియు

(బి) కేంద్ర ప్రభుత్వముచే నిర్ణయించబడునట్టి ఇతర వనరుల నుండి ప్రాధికార సంస్థచే స్వీకరించబడు అన్ని మొత్తములు.

(2) ఈ క్రింది వాటిని భరించు నిమిత్తము నిధిని ఉపయోగించవలెను-

(ఏ) ఛైర్‌పర్సన్ మరియు సభ్యులకు చెల్లించదగు వేతన, భత్యములు మరియు పరిపాలనపరమైన వ్యయములు, వీటిలో ప్రాధికార సంస్థ యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగుల విషయములో చెల్లించదగు వేతనములు, భత్యములు మరియు పింఛను చేరియుండును; మరియు

(బి) ఈ చట్టము ద్వారా ప్రాధికారమీయబడిన ఉద్దేశ్యములు మరియు ప్రయోజనముల నిమిత్తము అయ్యే వ్యయములు.]

1. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 11 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టము ద్వారా పరిచ్ఛేదము 12, పరిచ్ఛేదము 25 కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

లెక్కలు మరియు ఆడిటు.

26. (1) భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వముచే విహితపరచబడునట్టి ప్రరూపములో ప్రాధికారసంస్థ, సక్రమమైన లెక్కలు మరియు ఇతర సంగత రికార్డులను నిర్వహించి మరియు వార్షిక లెక్కల వివరణను తయారు చేయవలెను.

(2) ప్రాధికార సంస్థ యొక్క లెక్కలను, భారతదేశ కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుచే విహితపరచబడునట్టి అంతరావధులలో, ఆయనచే వార్షికముగా ఆడిటు చేయబడవలెను. అట్టి ఆడిటు సమయములో అందుకు సంబంధించి చేయబడిన ఏదేని వ్యయమును ప్రాధికార సంస్థచే సదరు కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుకు చెల్లించబడవలెను.

(3) ఈ చట్టము క్రింద, ప్రాధికార సంస్థ యొక్క లెక్కల ఆడిటుకు సంబంధించి భారతదేశ కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు మరియు ఆయనచే నియమించబడిన ఎవరేని వ్యక్తి, ప్రభుత్వ లెక్కలను ఆడిటు చేయుటకు సంబంధించి సాధారణంగా కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు కలిగి ఉండే అవే మాదిరి హక్కులు మరియు విశేషాధికారములు కలిగి ఉండును మరియు ప్రత్యేకించి, పుస్తకములు, లెక్కలు, సంబంధిత ఓచర్లు మరియు ఇతర దస్తావేజులు మరియు పత్రములు మొదలైన వాటిని సమర్పించవలసినదని అభ్యర్థించుటకు మరియు ప్రాధికార సంస్థ యొక్క ఏదేని కార్యాలయములను తనిఖీచేయుటకు అభ్యర్థన హక్కు కలిగి ఉండును.

(4) భారతదేశ కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు లేదా ఈ విషయంలో ఆయనచే ప్రాధికారమీయబడిన ఎవరేని ఇతర వ్యక్తిచే ధ్రువీకరించబడిన ప్రాధికార సంస్థ యొక్క లెక్కలను సదరు ఆడిటు నివేదికతో పాటు ప్రాధికార సంస్థ వార్షికముగా కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను మరియు కేంద్ర ప్రభుత్వము దానిని స్వీకరించిన వెను వెంటనే పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షమున ప్రవేశపెట్టవలెను.

రిటర్నులు మరియు వార్షిక నివేదిక మొదలైనవి.

27. (1) కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు కోరునట్టి ప్రాధికార సంస్థ యొక్క అధికార పరిధి క్రిందగల ఏదేని విషయమునకు సంబంధించిన వివరములను, కేంద్ర ప్రభుత్వము ఆదేశించునట్టి రిటర్నులు మరియు వివరణలను, విహితపరచబడునట్టి సమయములో మరియు అట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను ప్రాధికార సంస్థ, కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించవలెను.

(2) ప్రాధికార సంస్థ, విహితపరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి రీతిలో మరియు అట్టి సమయములో ప్రతి సంవత్సరములో ఒకసారి, ఈ క్రింది విషయములను సమకూరుస్తూ వార్షిక నివేదికను తయారు చేయవలెను,-

(ఎ) ప్రాధికార సంస్థయొక్క గత సంవత్సరమునకు సంబంధించినట్టి, అన్ని కార్యకలాపాల యొక్క వివరములు;

(బి) గత సంవత్సరపు వార్షిక లెక్కలు; మరియు

(సి) రాబోవు సంవత్సరము కొరకు పని కార్యక్రమమును.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద స్వీకరించిన నివేదిక యొక్క నకలును కేంద్ర ప్రభుత్వము సాధ్యమైనంత వెంటనే పార్లమెంటు యొక్క ఉభయ సదనముల సమక్షమున ప్రవేశపెట్టవలెను.

## అధ్యాయము - VI

## సమాచారమును పరిరక్షించుట

సమాచారము యొక్క భద్రత మరియు దానిని గోప్యముగా ఉంచుట.

28. (1) వైయక్తిక వ్యక్తుల యొక్క గుర్తింపు సమాచారమును మరియు అధిప్రమాణీకరణ రికార్డులను భద్రముగా ఉండునట్లు ప్రాధికార సంస్థ జాగ్రత్త వహించవలెను.

(2) ఈ చట్టము యొక్క నిబంధనలకు అధ్యధీనమై వైయక్తిక వ్యక్తులయొక్క గుర్తింపు సమాచారమును మరియు అధిప్రమాణీకరణ రికార్డులను గోప్యముగా ఉంచుటకు ప్రాధికార సంస్థ జాగ్రత్త వహించవలెను.

(3) ప్రాధికార సంస్థ, కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములో నిల్వ చేయబడిన సమాచారముతో సహా, తన నియంత్రణ క్రింద గల లేదా తన స్వాధీనమునందున్న సమాచారమును ఈ చట్టము లేదా అందుచేయబడిన వినియమముల క్రింద అనుమతించబడని ప్రవేశ సౌలభ్యము, ఉపయోగము లేదా వెల్లడిచేయుట మరియు ప్రమాదభరితమైన లేదా ఉద్దేశపూర్వకమైన విధ్వంసము, నష్టము లేదా చెరుపు నుండి భద్రత కల్పించుటకు మరియు పరిరక్షించుటకు అవసరమగు అన్ని చర్యలను తీసుకొనుటలో జాగ్రత్త వహించవలెను.

(4) ప్రాధికార సంస్థ ఉపపరిచ్ఛేదములు (1) మరియు (2)లకు భంగము వాటిల్లకుండా,-

(ఎ) సముచితమైనట్టి సాంకేతికపరమైన మరియు వ్యవస్థా పూర్వకమైన మరియు భద్రత చర్యలను అవలంభించి మరియు అమలు చేయవలెను;

(బి) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థ యొక్క ఏదేని కృత్యములను నిర్వర్తించుటకు నియమించబడినట్టి లేదా నియోగించబడినట్టి ఏజెన్సీలు, సంప్రదింపుదారులు, సలహాదారులు లేదా ఇతర వ్యక్తులు సమాచారము కొరకు సముచితమైనట్టి సాంకేతిక మరియు వ్యవస్థాపరమైనట్టి భద్రత చర్యలను నిర్వహించుటలో జాగ్రత్త వహించవలెను; మరియు

(సి) ఈ చట్టము క్రింద ప్రాధికార సంస్థపై విధించబడినట్టి వాటికి సమానమైనట్టి బాధ్యతలను విధించునట్టి ఏజెన్సీలు, సంప్రదింపుదారులు, సలహాదారులు లేదా ఇతర వ్యక్తులతో కుదుర్చుకొనిన కరారులు లేదా ఏర్పాట్లు మరియు ప్రాధికార సంస్థయొక్క అనుదేశములపై మాత్రమే అట్టి ఏజెన్సీలు, సంప్రదింపుదారులు, సలహాదారులు మరియు ఇతర వ్యక్తులు పనిచేయునట్లు కోరుటలో జాగ్రత్త వహించవలెను.

(5) ప్రస్తుతము అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికిని, మరియు ఈ చట్టములో ఇతర విధముగా నిబంధించబడినప్పటికిని, కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానమును నిర్వహించు ప్రాధికార సంస్థ లేదా దాని యొక్క ఎవరేని అధికారి లేదా ఇతర ఉద్యోగి లేదా ఏదేని ఏజెన్సీ తన సేవా కాలములోగాని లేదా అటు తరువాత గాని కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములో నిల్వచేయబడినట్టి ఏదేని సమాచారమును లేదా అధిప్రమాణీకరణ రికార్డును ఎవరికిని వెల్లడిచేయరాదు;

అయితే, వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడినట్టి రీతిలో ఆధార్ సంఖ్యాదారుడు తన యొక్క ప్రధానమైన జీవ పరిమాణ సంబంధిత సమాచారమును మినహాయించి తన యొక్క గుర్తింపు సమాచారమును సమకూర్చవలసినదని ప్రాధికార సంస్థను అభ్యర్థించవచ్చును.

సమాచారమును పాలు పంచుకొనుటలో నిర్బంధనలు.

29. (1) ఈ చట్టము క్రింద సేకరించిన లేదా సృష్టించబడినట్టి ఎట్టి ప్రధాన జీవ పరిమాణ సంబంధిత సమాచారమును,–

(ఎ) ఏ కారణము చేతనైనను ఎవరితో పాలు పంచుకొనరాదు; లేదా

(బి) ఈ చట్టము క్రింద ఆధార్ సంఖ్యలు సృష్టించడానికి మరియు అధిప్రమాణీకరణ నిమిత్తము కాక ఏదేని ఇతర ప్రయోజనము నిమిత్తము ఉపయోగించరాదు;

(2) ఈ చట్టము క్రింద సేకరించిన లేదా సృష్టించబడినట్టి, జీవ పరిమాణ సంబంధిత సమాచారము కానట్టి గుర్తింపు సమాచారమును ఈ చట్టము యొక్క నిబంధనలకు మరియు వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో మాత్రమే పాలు పంచుకొనవలెను.

[1][(3) అభ్యర్థించు సంస్థ లేదా ఆఫ్‌లైను సత్యాపనను కోరునట్టి సంస్థతో లభ్యంగా ఉన్న గుర్తింపు సమాచారమేదియు–

(ఎ) అధిప్రమాణీకరణకు లేదా ఆఫ్‌లైను సత్యాపన కొరకు ఏదేని సమాచారమును సమర్పించు సమయములో వైయక్తిక వ్యక్తికి వ్రాత పూర్వకముగా తెలియజేసిన ప్రయోజనముల నిమిత్తము కాకుండా ఏదేని ప్రయోజనమునకు ఉపయోగించరాదు; లేదా

(బి) అధిప్రమాణీకరణకు లేదా ఆఫ్‌లైను సత్యాపన కొరకు ఏదేని సమాచారమును సమర్పించు సమయములో వైయక్తిక వ్యక్తికి వ్రాతపూర్వకముగా తెలియజేసిన ప్రయోజనముల నిమిత్తము కాకుండా ఏదేని ప్రయోజనమునకు వెల్లడిచేయరాదు:

అయితే, ఖండములు (ఎ) మరియు (బి)ల క్రింది ప్రయోజనములు స్పష్టముగాను మరియు సంక్షిప్తమైన భాషలో వైయక్తిక వ్యక్తి అర్థము చేసుకొనదగు విధముగా ఉండవలెను.]

(4) ఆధార్ సంఖ్యాదారుని విషయములో ఈ చట్టము క్రింద సేకరించిన లేదా సృష్టించిన ఎట్టి ఆధార్ సంఖ్య [2][జనాభా సంబంధిత సమాచారము లేదా ఫోటోగ్రాపు సమాచారమును] వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి ప్రయోజనములకు మినహా ప్రచురించరాదు, వెల్లడి చేయరాదు లేదా బహిరంగంగా ప్రదర్శింపరాదు.

జీవ పరిమాణ సంబంధిత సమాచారమును సునిశితమైన ఆంతరంగిక (వ్యక్తిగత) సమాచారముగా పరిగణించబడవలసి ఉండుట.

2000లోని 21వది.

30. ఈ చట్టము మరియు అందుచేయబడిన వినియమముల ననుసరించి ఎలక్ట్రానిక్ ప్రరూపంలో సేకరించిన లేదా నిల్వచేసిన జీవ పరిమాణ సంబంధిత సమాచారమును "ఎలక్ట్రానిక్ రికార్డు" మరియు "సునిశితమైన వ్యక్తిగత దత్తాంశము లేదా సమాచారము"గా పరిగణించబడవలసి ఉండును. మరియు సమాచార సాంకేతిక చట్టము, 2000 లో గల నిబంధనలు మరియు అందు చేయబడిన నియమములు ఈ చట్టము యొక్క నిబంధనలను న్యూనత పరచునవిగా కాకుండాను మరియు వాటికి అదనముగాను అట్టి సమాచారమునకు వర్తించవలెను.

<u>విశదీకరణ</u> : ఈ పరిచ్ఛేదము నిమిత్తము, ఈ క్రింది పదబంధములు.–

2000లోని 21వది.

(ఎ) "ఎలక్ట్రానిక్ ప్రరూపము" అను పదబంధము, సమాచార సాంకేతిక చట్టము, 2000 యొక్క 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (అర్)లో దానికి ఒసగబడినట్టి అర్థమునే కలిగి ఉండును.

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 13, ఉపపరిచ్ఛేదము (3) కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టము ద్వారా పరిచ్ఛేదము 13, "లేదా ప్రధానమైన జీవపరిమాణ సంబంధిత సమాచారము" కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

(బి) "ఎలక్ట్రానిక్ రికార్డు" అను పద బంధము, సమాచార సాంకేతిక చట్టము, 2000 యొక్క 2వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (టి)లో దానికి ఒసగబడినట్టి అర్థమునే కలిగి ఉండును. 2000లోని 21వది.

(సి) "సునిశితమైన వ్యక్తిగత దత్తాంశము లేదా సమాచారము" అను పదబంధము సమాచార సాంకేతిక చట్టము, 2000, యొక్క 43ఏ పరిచ్ఛేదమునకు గల విశదీకరణ యొక్క ఖండము (iii) లో దానికి ఒసగబడినట్టి అర్థమునే కలిగిఉండును. 2000లోని 21వది.

జనాభా సంబంధిత సమాచారము లేదా జీవ పరిమాణ సంబంధిత సమాచారమును మార్చుట.

31. (1) ఆధార్ సంఖ్యాదారుని యొక్క ఏదేని జనాభా సంబంధిత సమాచారము తప్పుగా ఉన్నప్పుడు లేదా దరిమిలా మార్పు జరిగిన యెడల సదరు వ్యక్తి, కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములోని అతని యొక్క జనాభా సంబంధిత సమాచారమును వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో మార్పు చేయవలసినదిగా ప్రాధికారిని కోరవలెను.

(2) ఆధార్ సంఖ్యాదారుని యొక్క ఏదేని జీవ పరిమాణ సంబంధిత సమాచారమును ఏదైనా కారణము వలన కోల్పోయిన యెడల లేదా దరిమిలా మార్పు చెందిన యెడల, సదరు వ్యక్తి, కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములోని అతని యొక్క రికార్డులో వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో అవసరమైన మార్పుచేయవలసిందిగా ప్రాధికారిని కోరవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) లేదా ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఏదేని అభ్యర్థనను స్వీకరించిన మీదట, సదరు ప్రాధికారి సంతృప్తి చెందిన యెడల, అట్టి ఆధార్ సంఖ్యాదారునికి సంబంధించిన రికార్డులో కోరబడినట్టి మార్పుచేసి, సదరు విషయమును సంబంధిత వ్యక్తికి తెలియజేయవలెను.

(4) ఈ చట్టములో లేదా ఈ విషయములో అందు చేయబడిన వినియమముల ద్వారా నిబంధించబడిన రీతిలో తప్ప, కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములోని ఎటువంటి గుర్తింపు సమాచారమును మార్పు చేయరాదు.

తన సొంత సమాచారమునకు ప్రవేశ సౌలభ్యము మరియు అధిప్రమాణీకరణ కొరకు అభ్యర్థనల రికార్డులు.

32. (1) ప్రాధికార సంస్థ వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో మరియు అట్టి కాలావధి పాటు అధిప్రమాణీకరణ రికార్డును నిర్వహించవలెను;

(2) ప్రతి ఆధార్ సంఖ్యాదారుడు వినియమముల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి రీతిలో తనయొక్క అధిప్రమాణీకరణ రికార్డును పొందుటకు హక్కు కలిగి ఉండవలెను.

(3) ప్రాధికార సంస్థ తనంతతానుగా లేదా తన నియంత్రణ క్రింద గల ఏదేని వ్యక్తి లేదా సంస్థ ద్వారాగాని, అధిప్రమాణీకరణ కొరకైన ఏదేని సమాచారమును సేకరించరాదు, ఉంచరాదు లేదా నిర్వహించరాదు.

కొన్ని సందర్భాలలో సమాచారమును వెల్లడించుట.

33. (1) [1][ఉన్నత న్యాయస్థానపు న్యాయాధీశుడి) హోదాకు తక్కువగానట్టి న్యాయస్థానము యొక్క ఉత్తరువును పురస్కరించుకొని గుర్తింపు సమాచారము లేదా అధిప్రమాణీకరణ రికార్డులతో పాటు ఏదేని సమాచారము వెల్లడి చేయుటకు సంబంధించి 28వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లేదా ఉపపరిచ్ఛేదము (5) లేదా 29వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లో ఉన్నదేదియు వర్తించదు.

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 14, "జిల్లా న్యాయాధీశుడు" కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

అయితే, ప్రాధికార సంస్థ [1][మరియు సంబంధిత ఆధార్ సంఖ్యాదారుకు] విన్నవించుకొనుటకు అవకాశము నీయకుండా, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద, న్యాయస్థానముచే ఎట్టి ఉత్తరువు చేయబడరాదు.

[1][అంతేకాక ఇంకనూ, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద ప్రధానమైన జీవ పరిమాణ సంబంధిత సమాచారమును ఎవ్వరికిని వెల్లడి చేయరాదు.]

(2) కేంద్ర ప్రభుత్వము యొక్క ఉత్తరువు ద్వారా, ఈ విషయంలో ప్రత్యేకముగా ప్రాధికారమీయ బడినట్టి భారత ప్రభుత్వ [2][కార్యదర్శి] హోదాకు తక్కువగానట్టి అధికారి యొక్క ఆదేశమును పురస్కరించుకొని, జాతీయ భద్రతా హితము దృష్ట్యా, గుర్తింపు సమాచారము లేదా అధిప్రమాణీకరణ రికార్డులతో పాటు, ఏదేని సమాచారము వెల్లడిచేయుటకు సంబంధించి, 28వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లేదా ఉపపరిచ్ఛేదము (5) మరియు 29వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి), ఉప-పరిచ్ఛేదము (2) లేదా ఉపపరిచ్ఛేదము (3)లో ఉన్నదేదియు వర్తించదు:

అయితే, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద జారీ చేయబడినట్టి ప్రతి ఆదేశము, అది అమలులోనికి వచ్చుటకు ముందుగా, మంత్రిమండలి కార్యదర్శి మరియు శాసన వ్యవహారముల శాఖ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మరియు సాంకేతిక సమాచారశాఖలోని భారత ప్రభుత్వ కార్యదర్శులతో కూడినట్టి పర్యవేక్షణ కమిటీచే పునర్విలోకనము చేయబడవలెను:

అంతేకాక, ఇంకనూ ఈ ఉపపరిచ్ఛేదము క్రింద జారీ చేయబడినట్టి ఏదేని ఆదేశము, అది జారీ చేయబడిన తేదీ నుండి మూడు మాసముల కాలావధిపాటు శాసనమాన్యతను కలిగి ఉండవలెను మరియు పర్యవేక్షణ కమిటీచే పునర్విలోకనము చేయబడిన తరువాత మరొక మూడుమాసముల కాలావధిపాటు పొడిగించబడదగి ఉండవలెను.

## [3][అధ్యాయము - VIఏ
## సివిలు శాస్తులు

*ఈ చట్టపు నిబంధనలు, నియమములు, వినియమములు మరియు ఆదేశములను పాటించుటలో వైఫల్యము చెందినందుకు శాస్తి.*

33ఏ. (1) ఆధార్ జీవావరణ వ్యవస్థలోని ఒక వ్యక్తి లేక సంస్థ ఈ చట్టపు నిబంధనలు, అందుచేయబడిన నియమములు లేదా వినియమములు లేదా 23ఏ పరిచ్ఛేదము క్రింద ప్రాధికార సంస్థచే జారీచేయబడిన ఆదేశములను పాటించుటలో వైఫల్యము చెందినచో లేదా ప్రాధికారసంస్థ కోరిన ఏదేని సమాచారమును, దస్తావేజును లేదా నివేదిక యొక్క రిటర్నును సమర్పించుటలో వైఫల్యము చెందినయెడల అట్టి వ్యక్తి లేదా సంస్థ ప్రతి ఉల్లంఘనకు ఒక కోటి రూపాయలవరకు విస్తరించగల సివిలు శాస్తితోను మరియు వైఫల్యము కొనసాగుతున్న సందర్భంలో మొదటి ఉల్లంఘన తరువాత వైఫల్యము కొనసాగిన ప్రతిదినమునకు పదిలక్షల రూపాయల వరకు విస్తరించగల అదనపు శాస్తితో శిక్షింపబడదగి ఉండవలెను.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద విధించబడిన ఏదేని శాస్తి తాలూకు పైకము చెల్లించబడనిచో, సదరు పైకమును భూమి శిస్తు బకాయివలె వసూలు చేయబడదగి ఉండవలెను.

*న్యాయ నిర్ణయము చేయు అధికారము.*

33బీ. (1) 33ఏ పరిచ్ఛేదము క్రింద న్యాయనిర్ణయము చేయు నిమిత్తము మరియు అందు శాస్తిని విధించుటకును భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి హోదాకు తక్కువ కాని మరియు విహితపరచబడునట్టి అర్హత మరియు అనుభవం కలిగిన ప్రాధికార సంస్థ యొక్క ఒక అధికారిని, విహితపరచబడునట్టి రీతిలో విచారణ నిర్వహించుటకు న్యాయనిర్ణయ అధికారిగా ప్రాధికార సంస్థ నియమించవలెను.

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 14 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టము ద్వారా పరిచ్ఛేదము 14, "సంయుక్త కార్యదర్శి" అనుపదబంధము కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
3. అదే చట్టము ద్వారా, పరిచ్ఛేదము 15 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏ విచారణయు, ప్రాధికార సంస్థచే చేయబడిన ఫిర్యాదుపై తప్ప, ప్రారంభించబడరాదు.

(3) న్యాయ నిర్ణయముచేయు అధికారి విచారణను జరుపునపుడు ఈ క్రింది విధముగా వ్యవహరించవలెను–

(ఎ) ఫిర్యాదు చేయబడిన, ఆధార్ జీవావరణ వ్యవస్థలోని వ్యక్తికి లేదా సంస్థకు ఆకర్ణించుకొనుటకు అవకాశమునీయవలెను;

(బి) న్యాయ నిర్ణయ అధికారి అభిప్రాయములో సాక్ష్యమిచ్చుటకు లేదా విచారణ యొక్క విషయవస్తువుకు ఉపయోగపడగల లేదా సంగతమైన ఏదైనా దస్తావేజును దాఖలు చేయుటకు కేసుకు సంబంధించి వాస్తవాలు మరియు పరిస్థితులు తెలిసిన ఎవరేని వ్యక్తిని సమను చేయుటకు మరియు హాజరు అగునట్లు చూచుటకు అధికారము కలిగి ఉండవలెను.

(4) అట్టి విచారణ జరిపిన మీదట న్యాయ నిర్ణయ అధికారి, ఆధార్ జీవావరణ వ్యవస్థలోని వ్యక్తి లేదా సంస్థ ఈ చట్టపు ఏవేని నిబంధనలు, లేదా అందు చేయబడిన నియమములు, వినియమములను లేదా 23ఏ పరిచ్ఛేదము క్రింద ప్రాధికార సంస్థచే జారీచేయబడిన ఆదేశములను పాటించుటలో వైఫల్యము చెందినయెడల లేదా ఏదేని సమాచారమును, దస్తావేజును లేదా ప్రాధికార సంస్థ కోరునట్టి నివేదిక యొక్క రిపోర్టును సమర్పించుటలో వైఫల్యము చెందినయెడల సదరు న్యాయ నిర్ణయ అధికారి సంతృప్తిచెందినచో 33ఏ పరిచ్ఛేదము క్రింద తాను ఉచితమని భావించునట్టి శాస్తిని విధించవచ్చును.

అపిలేటు ట్రిబ్యునలుకు అపీళ్లు. 1997లో 24వది.

33సీ. (1) భారత టెలికామ్ క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 1997 యొక్క 14వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన టెలికామ్ వివాదముల పరిష్కార మరియు అపిలేటు ట్రిబ్యునలు, ఈ చట్టము క్రింద న్యాయ నిర్ణయ అధికారి యొక్క నిర్ణయముపై అపీళ్లను విచారించు నిమిత్తము అపిలేటు ట్రిబ్యునలుగా ఉండవలెను.

(2) ఆధార్ జీవావరణ వ్యవస్థలోని వ్యక్తి లేదా సంస్థ, 33బీ పరిచ్ఛేదము క్రింద న్యాయ నిర్ణయ అధికారి యొక్క ఉత్తరువు వలన వ్యథితుడైనపుడు, అపిలు చేయబడిన ఉత్తరువును స్వీకరించిన తేదీ నుండి నలభై ఐదు దినముల కాలావధి లోపల విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టిరీతిలోను మరియు అట్టి రుసుముతోను అపిలేటు ట్రిబ్యునలుకు అపీలును దాఖలు చేసుకొనవచ్చును:

అయితే, సదరు కాలావధిలోపల అపీలును దాఖలు చేయలేక పోవుటకు సబబైన కారణము గలదని అది సంతృప్తి చెందినయెడల సదరు నలభైఐదు దినముల కాలావధి ముగిసిన తరువాత కూడా అపిలేటు ట్రిబ్యునలు అపీలును స్వీకరించవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద అపీలును స్వీకరించిన మీదట, అపీలు పక్షకారులు విన్నవించుకొనుటకు అవకాశమును ఇచ్చిన తరువాత, అపిలేటు ట్రిబ్యునలు, అపీలు చేయబడిన ఉత్తరువును ఖాయపరుస్తూ, మార్పుచేస్తూ లేదా రద్దుచేస్తూ తాను ఉచితమని భావించునట్టి ఉత్తరువులను జారీ చేయవచ్చును.

(4) అపిలేటు ట్రిబ్యునలు తాను చేసిన ప్రతి ఉత్తరువు యొక్క నకలును అపీలు పక్షకారులకు మరియు న్యాయి నిర్ణయి అధికారికి పంపవలెను.

(5) ఉపపరిచ్ఛేదము (2) క్రింద దాఖలు చేయబడిన ఏదేని అపీలును సాధ్యమైనంత శీఘ్రముగా అపిలేటు ట్రిబ్యునలు దానిని వ్యవహరించవలెను మరియు అది తనకు సమర్పించబడిన తేదీ నుండి ఆరుమాసముల లోపల ఆ అపీలును పరిష్కరించుటకు ప్రతియొక ప్రయత్నము చేయబడవలెను.

(6) అపిలేటు ట్రిబ్యునలు తన సమక్షమున గల అపీలుకు సంబంధించి నిర్ణయము చేయు నిమిత్తము అట్టి అపీలును పరిష్కరించుటకు సంగతమైన రికార్డులను తెప్పించుకొని మరియు తాను ఉచితమని భావించునట్టి ఉత్తరువులను జారీచేయవచ్చును.

అపిలేటు ట్రిబ్యునలు యొక్క ప్రక్రియ మరియు అధికారములు. 1997లో 24వది.

33డీ. భారత టెలికామ్ క్రమబద్ధీకరణ ప్రాధికార సంస్థ చట్టము, 1997 యొక్క 14-ఐ నుండి 14కె (రెండూ కలుపుకొని) 16వ మరియు 17వ పరిచ్ఛేదములలోని నిబంధనలను అపిలేటు ట్రిబ్యునలు ఆ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించుటలో అవి వర్తించునట్లుగానే అవసరమైన మార్పులతో ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించుటకు వర్తించవలెను.

భారత సర్వోన్నత న్యాయ స్థానమునకు అపీలు. 1908లో 5వది.

33ఈ. (1) సివిలు ప్రక్రియాస్మృతి, 1908 లేదా తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికిని అపిలేటు ట్రిబ్యునలు యొక్క మధ్యకాలీన ఉత్తరువు కానట్టి ఏదేని ఉత్తరువుపై, అట్టి ఉత్తరువు మూలంగా ఉత్పన్నమయ్యే సారభూతమైన శాసనిక ప్రశ్న విషయములో సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలు చేసుకొనవచ్చును.

(2) అపిలేటు ట్రిబ్యునలుచే తీసుకొనబడిన ఏదేని నిర్ణయము లేదా చేయబడిన ఉత్తరువుపై పక్షకారుల సమ్మతినిచ్చినపుడు ఎటువంటి అపీలు ఉండదు.

(3) అపీలు చేయబడిన ఏదేని నిర్ణయము లేదా ఉత్తరువు తేదీ నుండి నలభై ఐదు దినముల కాలావధి లోపల ఈ పరిచ్ఛేదము క్రింద ప్రతి అపీలును దాఖలు చేయవలెను:

అయితే, ఆ కాలావధి లోపల అపీలును దాఖలు చేయలేకపోవుటకు తగినంత కారణముగలదని సర్వోన్నత న్యాయస్థానము సంతృప్తిచెందినచో సదరు నలభై ఐదు దినములు గడిచిన తరువాత కూడా అపీలును స్వీకరించవచ్చును.

సివిలు న్యాయ స్థానము అధికారిత పరిధిని కలిగి ఉండకుండుట.

33ఎఫ్. ఈ చట్టము క్రింద నియమించబడిన న్యాయనిర్ణయ అధికారి ఏదేని విషయమునకు సంబంధించి ఏదేని దావా లేదా శాసనిక ప్రొసీడింగు లేదా నిర్ణయించుటకు ఈ చట్టము ద్వారా దాని క్రింద ప్రాధికారమీయబడిన అపిలేటు ట్రిబ్యునలు మరియు ఈ చట్టము క్రింద లేదా దాని ద్వారా ఒనగబడిన ఏదేని అధికారమును పురస్కరించుకొని తీసుకొనిన లేదా తీసుకొనబడు ఏదేని చర్య విషయములో ఏదేని న్యాయస్థానము లేదా ఇతర ప్రాధికార సంస్థచే నిషేధాజ్ఞ మంజూరు చేయబడరాదు.]

## అధ్యాయము - VII

## అపరాధములు మరియు శాస్తులు

34. ఏదేని తప్పుడు జనాభా సంబంధిత సమాచారము లేదా జీవ పరిమాణ సంబంధిత సమాచారమును సమకూరుస్తూ, మరణించిన లేదా జీవించి ఉన్న వాస్తవిక లేదా కాల్పనికమైన మరొక వ్యక్తిగా ప్రతిరూపణము చేసిన లేదా చేయుటకు ప్రయత్నించిన వారెవరైననూ, మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కారాగారవాసముతోను లేదా పదివేల రూపాయల వరకు ఉండగల జరిమానాతో లేదా రెండింటికి శిక్షించబడదగి ఉండవలెను.

నమోదుచేసుకొను సమయములో ప్రతిరూపణము చేసినందుకు శాస్తి.

35. మరణించిన లేదా జీవించియున్న మరొక వ్యక్తిగా ఏదేని జనాభా సంబంధిత సమాచారమును లేదా జీవ పరిమాణ సంబంధిత సమాచారమును మార్పు చేసినా, మార్పు చేయుటకు ప్రయత్నించినా ఆధార్ సంఖ్యాదారునికి కీడుచేయు ఉద్దేశముతో లేక దుశ్చేష్టతో లేదా ఆధార్ సంఖ్యాదారుని యొక్క గుర్తింపును వాడుకొను (వినియోజితము చేయు) ఉద్దేశముతో ప్రతిరూపణముచేసినా లేక చేయుటకు ప్రయత్నించిన వారెవరైననూ మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కారాగారవాసముతో లేదా పదివేల రూపాయల వరకు ఉండగల జరిమానాతో శిక్షింపబడదగును.

జనాభా సంబంధిత సమాచారమును లేదా జీవ పరిమాణ సంబంధిత సమాచారమును మార్పుచేస్తూ, ఆధార్ సంఖ్యాదారునిగా ప్రతిరూపణము చేసినందుకు శాస్తి.

36. ఈ చట్టము యొక్క నిబంధనల క్రింద గుర్తింపు సమాచారమును సేకరించుటకు ప్రాధికారమును పొందని ఎవరైన వ్యక్తి, ఆ విధముగా చేయుటకు ప్రాధికారము పొందిన వ్యక్తిగా, పదములతో ప్రవర్తనతో లేదా ఆ విధమైన వైఖరితో వ్యవహరించిన వారెవరైనను, మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కారాగారవాసముతో లేదా పదివేల రూపాయల వరకు ఉండగల జరిమానాతోను లేదా ఒక కంపెనీ అయిన సందర్భములో ఒక లక్ష రూపాయల వరకు ఉండగల జరిమానాతోను లేదా రెండింటితో శిక్షించబడదగి ఉండవలెను.

ప్రతిరూపణము చేసినందుకు శాస్తి.

37. ఈ చట్టము యొక్క నిబంధనలను పురస్కరించుకొని కుదుర్చుకొనిన ఏదేని కరారు లేదా ఏర్పాటును ఉల్లంఘిస్తూ, ఈ చట్టము లేదా అందుచేయబడిన వినియమముల క్రింద ప్రాధికారమీయబడని ఎవరేని వ్యక్తికి పేరును నమోదుచేయు సమయములో లేదా అధిప్రమాణీకరించిన సమయంలో సేకరించిన ఏదేని గుర్తింపు సమాచారమును ఉద్దేశపూర్వకముగా వెల్లడిచేసిన, ప్రసారము చేసిన, వాటి ప్రతులను తీసిన లేదా ఇతర విధముగా ప్రసరణము చేసిన వారెవరైనను, మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కారాగారవాసముతో లేదా పదివేల రూపాయల వరకు ఉండగల జరిమానాతోను లేదా ఒక కంపెనీ అయిన సందర్భములో ఒక లక్షరూపాయల వరకు ఉండగల జరిమానాతోను లేదా రెండింటితో శిక్షించబడదగి ఉండవలెను.

గుర్తింపు సమాచారమును వెల్లడించినందుకు శాస్తి.

38. ప్రాధికారి ద్వారా ప్రాధికారమీయబడని వారెవరైననూ, ఉద్దేశపూర్వకముగా,-

(ఎ) కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానానికి ప్రవేశ సౌలభ్యమును కలిగించిన లేదా అట్టి ప్రవేశ సౌలభ్యమునకు భద్రత కలిగించిన;

(బి) కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానము నుండి లేదా తొలగించదగు నిల్వ మాధ్యమములో నిల్వ చేసిన ఏదేని దత్తాంశమును డౌనులోడ్‌చేసిన, ప్రతులను లేదా ఉదాహృతులను తీసిన;

కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానానికి అనధికారికంగా ప్రవేశ సౌలభ్యం కలిగించినందుకు శాస్తి.

(సి) కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములో ఏదేని వినాశిని లేదా ఇతర కంప్యూటర్ మాలిన్యము ప్రవేశపెట్టుట లేదా ప్రవేశపెట్టుటకు కారణమైన;

(డి) కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములోని దత్తాంశమునకు చెరుపు జరిగిన లేదా చెరుపును కలిగించిన;

(ఇ) కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానమునకు ప్రవేశ సౌలభ్యమునకు అంతరాయము కల్గిన లేదా అంతరాయమును కలిగించిన;

(ఎఫ్) కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానానికి ప్రవేశ సౌలభ్యమునకు ప్రాధికారమీయబడినట్టి ఎవరేని వ్యక్తి నిరాకరించిన లేదా నిరాకరణను కలిగించిన;

(జి) ఎవరైనా వ్యక్తి 28వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) ఉల్లంఘిస్తూ ఏదైనా సమాచారాన్ని వెలువరించినా లేదా 29వ పరిచ్ఛేదమును ఉల్లంఘిస్తూ సమాచారమును పంచుకొనిన, ఉపయోగించిన లేదా ప్రదర్శింపచేసిన లేదా పైన పేర్కొనిన ఏదేని చర్యలలో అందుకు సహాయం చేసిన;

(హెచ్) ఏదేని తొలగించదగు నిల్వ మాధ్యమములో నిల్వచేసిన లేదా కేంద్ర గుర్తింపు దత్తాంశమును పదిలపరచు స్థానములోని ఏదేని సమాచారమును నాశనం చేసినా, చెరుపు చేసినా లేదా మార్పులు చేర్పులు చేసిన లేదా ఏవిధముగానైనా దాని విలువను లేదా ఉపయోగితను తగ్గించిన లేదా హాని కలిగించు రీతిగా ప్రభావం చూపునట్లు చేసిన; లేదా

(ఐ) ప్రాధికార సంస్థచే ఉపయోగించబడిన ఏదేని కంప్యూటర్ మూలభాషకు చెరుపు చేసే ఉద్దేశ్యంతో దొంగిలించిన, మరుగుపరచిన, నాశనంచేసిన లేదా అందుకు ఎవరైనా వ్యక్తి హేతువైనను;

[1][- పది సంవత్సరముల] వరకు విస్తరించగల కారాగారవాసము మరియు పది లక్షల రూపాయలకు తక్కువ కానట్టి జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను.

2000లోని 21వది.

<u>విశదీకరణ</u> : ఈ పరిచ్ఛేదము నిమిత్తము "కంప్యూటర్ మాలిన్యము", "కంప్యూటర్ వినాశిని" మరియు "చెరుపు" అను పదబంధములు, సమాచార సాంకేతిక చట్టము, 2000 యొక్క 43వ పరిచ్ఛేదమునకు గల విశదీకరణలో వాటికి ఒసగబడిన అర్థములనే వరుసగా కలిగి ఉండవలెను మరియు "కంప్యూటర్ మూలభాష" అను పదబంధము, సదరు చట్టపు 65వ పరిచ్ఛేదమునకు గల విశదీకరణలో దానికి ఒసగబడిన అర్థమునే కలిగి ఉండవలెను.

కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములోని దత్తాంశమును అక్రమముగా మార్చినందుకు శాస్తి.

39. ఆధార్ సంఖ్యాదారునికి సంబంధించిన సమాచారమును మార్పుచేయు లేదా దాని యొక్క ఏదేని సమాచారమును కనుగొను ఉద్దేశముతో, కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములోని దత్తాంశమును ఉపయోగించిన లేదా అక్రమముగా మార్చిన లేదా తొలగించుటకు వీలుగల నిల్వ మాధ్యమములోని సమాచారమును ప్రాధికార సంస్థచే ప్రాధికారమీయబడనట్టి వారెవరైననూ [2][పది సంవత్సరముల] వరకు విస్తరించగల కారావాసముతో మరియు పదివేల రూపాయల వరకు ఉండగల జరిమానాతో శిక్షింపబడదగి ఉండవలెను.

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 16, "3 సంవత్సరములు" అనుపదబంధము కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టము ద్వారా పరిచ్ఛేదము 17, ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

40. వారెవరైనను,-

[1][అభ్యర్థించు వ్యక్తి లేక సంస్థ లేక ఆఫ్‌లైను సత్యాపన కోర్కు వ్యక్తి లేక సంస్థచే ప్రాధికారము పొందకుండా ఉపయోగించినందుకు శాస్తి.

(ఎ) అభ్యర్థించే వ్యక్తి లేక సంస్థగా ఉంటూ 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)ను ఉల్లంఘిస్తూ, ఒక వైయక్తిక వ్యక్తి యొక్క గుర్తింపు సమాచారమును ఉపయోగించిన; లేదా

(బి) ఆఫ్‌లైను సత్యాపనను కోరుతూ ఒక వ్యక్తి లేక సంస్థ, 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)ను ఉల్లంఘిస్తూ ఒక వైయక్తిక వ్యక్తి యొక్క గుర్తింపు సమాచారమును ఉపయోగించిన,

మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కారాగారవాసముతో లేదా పదివేల రూపాయల వరకు ఉండగల జరిమానాతో శిక్షించబడదగి ఉండవలెను లేదా ఒక కంపెనీ అయిన యెడల ఒక లక్ష రూపాయల వరకు ఉండగల జరిమానాతో లేదా రెండింటితో శిక్షించబడదగి ఉండవలెను.]

41. నమోదు చేయు ఏజెన్సీ అయియుండి లేదా అభ్యర్థించు వ్యక్తి లేక సంస్థ అయివుండి 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క లేదా 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) యొక్క అవశ్యకతలను పాటించుటలో వైఫల్యము చెందిన వారెవరైనను ఒక సంవత్సరము వరకు విస్తరించగల కారాగారవాసముతో లేదా పదివేల రూపాయల వరకు ఉండగల జరిమానాతో లేదా అది ఒక కంపెనీ అయినపుడు ఒక లక్ష రూపాయల వరకు ఉండగల జరిమానాతో లేదా రెండింటితో శిక్షించబడదగి ఉండవలెను.

వర్తమాన ఆవశ్యకములను పాటించనందుకు శాస్తి.

42. ఈ చట్టము లేదా అందు చేయబడిన నియమములు లేదా వినియమముల క్రింద, ఈ పరిచ్ఛేదము మినహా మరెక్కడను ఎట్టి నిర్దిష్టమైన శాస్తి సమకూర్చబడనట్టి అపరాధమును చేసిన వారెవరైనను [2][(మూడు సంవత్సరముల] వరకు విస్తరించగల కారాగారవాసముతో లేదా ఇరవై ఐదువేల రూపాయల వరకు ఉండగల జరిమానాతో లేదా ఒక కంపెనీ అయినయెడల ఒక లక్ష రూపాయలవరకు ఉండగల జరిమానాతో లేదా రెండింటితో శిక్షించబడదగి ఉండవలెను.

సాధారణ శాస్తి.

43. (1) ఈ చట్టము క్రింద అపరాధము ఒక కంపెనీచే చేయబడినచో, ఆ అపరాధము జరిగిన సమయమున కంపెనీ మరియు కంపెనీ వ్యవహారముల నిర్వహణకు బాధ్యత వహించుచూ మరియు బాధ్యుడైన వ్యక్తి సదరు అపరాధమునకు బాధ్యులై తదనుగుణముగా చర్యలు ప్రారంభించబడి మరియు శిక్షింపబడవలెను.

కంపెనీలచే అపరాధములు.

అయితే, ఆ అపరాధము తనకు తెలియకుండా జరిగినదని లేదా అట్టి అపరాధము జరుగకుండా ఉండుటకు తగిన ముందు జాగ్రత్తలను తాను తీసుకొనినట్లు రుజువు చేసినయెడల ఈ ఉపపరిచ్ఛేదములో ఉన్నదేదియు, ఈ చట్టములో సమకూర్చబడిన ఏదేని శిక్ష అట్టి ఏ వ్యక్తిని గురిచేయదు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును ఒక కంపెనీ చేసియుండి, సదరు కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర అధికారి యొక్క ఆపాదించదగు సమ్మతితో లేదా ఉపేక్షతో అట్టి వారి ఏదేని నిర్లక్ష్యముతో జరిగినదని నిరూపించబడిన యెడల అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర అధికారి అపరాధమును చేసినట్లు దోషిగా భావించబడి, తదనుసారంగా చర్యలు ప్రారంభించబడి మరియు శిక్షించబడవలెను.

<u>విశదీకరణ</u> : ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమిత నికాయము మరియు ఒక ఫర్మ్ లేదా వైయక్తిక వ్యక్తుల అసోసియేషను చేరియుండును అని అర్థము; మరియు

(బి) ఒక ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా ఫర్మ్‌లోని భాగస్వామి అని అర్థము.

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 18, పరిచ్ఛేదము 40 కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టము ద్వారా పరిచ్ఛేదము 19, "ఒక సంవత్సరము" కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

భారతదేశము వెలుపల జరిపిన అపరాధమునకు లేదా ఉల్లంఘనకు చట్టము వర్తించుట.

44. (1) ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలకు అధ్యధీనమై ఈ చట్టము యొక్క నిబంధనలు, జాతీయతతో నిమిత్తము లేకుండా ఎవరేని వ్యక్తిచే భారతదేశము వెలుపల చేయబడిన ఏదేని అపరాధమునకు లేదా ఉల్లంఘనకు కూడా ఈ చట్టము యొక్క నిబంధనలు వర్తించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) నిమిత్తము ఏవరేని వ్యక్తిచే భారతదేశము వెలుపల చేయబడిన ఏదేని అపరాధమునకు లేదా ఉల్లంఘనకు కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములోని ఏదేని దత్తాంశములో ఉన్న ఉల్లంఘన లేదా అపరాధమునకు సంబంధించిన చర్య లేదా నిర్వహణకు ఈ చట్టము యొక్క నిబంధనలు వర్తించవలెను.

అపరాధములను దర్యాప్తు చేయుటకు అధికారము. 1974లోని 2వది.

45. క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, పోలీసు ఇన్‌స్పెక్టరు హోదాకు తక్కువ హోదాకానట్టి పోలీసు అధికారి, ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును దర్యాప్తు చేయవలెను.

ఇతర శిక్షలతో జోక్యము లేకుండా శాస్తులు.

46. ఈ చట్టము క్రింద విధించబడిన ఎట్టి శాస్తియు, ప్రస్తుతము అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద ఏదేని ఇతర శాస్తి లేదా శిక్షను విధించుటను నివారించదు.

అపరాధముల సంజ్ఞేయము.

47. (1) ప్రాధికార సంస్థ లేదా ఎవరేని అధికారి లేదా ఆయనచే ప్రాధికారమీయబడిన వ్యక్తిచే చేయబడిన ఫిర్యాదుపై తప్ప, ఈ చట్టము క్రింద శిక్షించబడదగు ఏదేని అపరాధమును ఏ న్యాయ స్థానముగాని సంజ్ఞేయము చేయరాదు.

[1][అయితే, ఆధార్ సంఖ్యాదారు లేదా వైయక్తిక వ్యక్తిచే చేయబడిన ఫిర్యాదుపై న్యాయస్థానము 34వ లేదా 35వ లేదా 36వ లేదా 37వ లేదా 40వ లేదా 41వ పరిచ్ఛేదము క్రింద శిక్షించబడదగు ఏదేని అపరాధమును సంజ్ఞేయము గావించవచ్చును.]

(2) ఈ చట్టము క్రింద శిక్షించబడదగు ఏదేని అపరాధమును ముఖ్య మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు లేదా ముఖ్య న్యాయిక మేజిస్ట్రేటు హోదాకు తక్కువకానట్టి ఏ న్యాయ స్థానముగాని విచారణ జరుపరాదు.

## అధ్యాయము – VIII
## వివిధ విషయములు

ప్రాధికార సంస్థను రద్దుచేయుటకు కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారము.

48. (1) కేంద్ర ప్రభుత్వము ఎప్పుడైననూ,–

(ఎ) ప్రాధికార సంస్థ తన నియంత్రణలో లేని పరిస్థితుల వలన ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద విధించబడిన కృత్యములను నిర్వర్తించలేక పోతున్నదని లేదా కర్తవ్యములను నిర్వహించలేక పోతున్నదని అభిప్రాయపడినయెడల; లేదా

(బి) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే ఇవ్వబడిన ఏవేని ఆదేశములను పాటించుటలో ప్రాధికార సంస్థ తరచుగా వైఫల్యము చెందుచుండినయెడల లేదా ఈ చట్టపు నిబంధనల ద్వారా లేదా దాని క్రింద విధించబడిన కృత్యములను నిర్వర్తించుటలోను లేదా కర్తవ్యములను నిర్వహించుటలో వైఫల్యము చెందుచున్నట్లు అభిప్రాయపడినయెడల మరియు తత్ఫలితముగా ప్రాధికార సంస్థ యొక్క విత్తీయ స్థితి లేదా పరిపాలన వ్యవహారములు కుంటుపడుతున్నట్లు భావించినయెడల; లేదా

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా, పరిచ్ఛేదము 20 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

(సి) ప్రజా అత్యయిక పరిస్థితి నెలకొని ఉన్నట్లు భావించినయెడల,

కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఆరు మాసములకు మించని విధంగా అందు నిర్దిష్టపరచబడునట్టి కాలావధిపాటు ప్రాధికార సంస్థను రద్దుపరచవచ్చును. రాష్ట్రపతి ఆదేశించునట్లు ఈ చట్టము క్రింది అధికారములను వినియోగించుటకు మరియు కర్తవ్యములను నిర్వహించుటకు ఒక వ్యక్తిని లేదా వ్యక్తులను నియమించవచ్చును:

అయితే, కేంద్ర ప్రభుత్వము ఏదేని అట్టి అధిసూచనను జారీచేయుటకు ముందుగా, ప్రతిపాదిత రద్దు విషయంలో విన్నవించుకొనుటకు ప్రాధికార సంస్థకు సబబైన అవకాశమును ఈయవలెను మరియు ఈ విషయంలో ప్రాధికార సంస్థ యొక్క విన్నపములు అందినయెడల వాటిని కేంద్ర ప్రభుత్వము పర్యాలోచించవలెను.

(2) ప్రాధికార సంస్థను రద్దుచేస్తూ, ఉపపరిచ్ఛేదము (1) క్రింద అధిసూచనను ప్రచురించిన మీదట,-

(ఎ) రద్దు తేదీ నుండి ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులు తమ తమ పదవులను ఖాళీచేయవలెను;

(బి) ఈ చట్టపు నిబంధనల ద్వారా లేదా వాటి క్రింద అన్ని అధికారములు, కృత్యములు మరియు కర్తవ్యములను, ఉపపరిచ్ఛేదము (3) క్రింద ప్రాధికార సంస్థ తిరిగి ఏర్పాటు చేయబడనంత వరకు ప్రాధికార సంస్థ తరఫున లేదా దాని ద్వారా వినియోగించబడు అధికారములను లేదా నిర్వర్తించబడునట్టి కృత్యములను ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన వ్యక్తి లేదా వ్యక్తులు వినియోగించవలెను మరియు నిర్వర్తించవలెను; మరియు

(సి) ప్రాధికార సంస్థ కలిగిఉన్న లేదా దానిచే నియంత్రించబడునట్టి అన్ని ఆస్తులు ఉపపరిచ్ఛేదము (3) క్రింద ప్రాధికార సంస్థ తిరిగి ఏర్పాటు చేయబడునంత వరకు కేంద్ర ప్రభుత్వమునందు నిహితము కావలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద జారీచేయబడిన అధిసూచనలో నిర్దిష్టపరచబడిన రద్దు కాలావధి ముగిసిన మీదట లేదా అంతకు ముందు కేంద్ర ప్రభుత్వము, ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యులను తాజాగా నియమిస్తూ ప్రాధికార సంస్థను తిరిగి ఏర్పాటు చేయవలెను మరియు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎ) క్రింద సంస్థ అధికారి తన పదవిని ఖాళీచేసిన సందర్భములో, ఆయన తిరిగి నియామకము కొరకు అనర్హునిగా భావించరాదు.

(4) కేంద్ర ప్రభుత్వము ఉపపరిచ్ఛేదము (1) క్రింద జారీ చేయబడిన అధిసూచన యొక్క ప్రతినొక దానిని మరియు ఈ చట్టము క్రింద తీసుకొనబడిన ఏదేని చర్య యొక్క పూర్తి నివేదికను మరియు సదరు చర్యతీసుకొనుటకు దారితీసిన పరిస్థితులను, సాధ్యమైనంత త్వరగా పార్లమెంటు యొక్క ఉభయ సదనముల సమక్షమున సమర్పించవలెను.

సభ్యులు, అధికారులు మొదలైనవారు పబ్లిక్ సేవకులుగా ఉండుట. 1860లోని 45వది.

49. ప్రాధికార సంస్థ యొక్క చైరపర్సన్ సభ్యులు, అధికారులు మరియు ఇతర ఉద్యోగులు ఈ చట్టపు ఏదేని నిబంధనలను పురస్కరించుకొని పనిచేయునపుడు లేదా పనిచేయుటకు ఉద్దేశించినపుడు, భారత శిక్షాస్మృతి యొక్క 21వ పరిచ్ఛేదము యొక్క అర్థములోపల పబ్లికు సేవకులుగా పరిగణించబడవలెను.

ఆదేశములు జారీచేయుటకు కేంద్రప్రభుత్వ అధికారము.

50. (1) ఈ చట్టము యొక్క పైన పేర్కొనబడిన నిబంధనలకు భంగము వాటిల్లకుండా ప్రాధికార సంస్థ ఈ చట్టము క్రింద తన అధికారములను వినియోగించవలెను మరియు తన కృత్యములను నిర్వర్తించవలెను. మరియు ఆయా సమయములందు వ్రాతపూర్వకముగా కేంద్ర ప్రభుత్వము విధానపూర్వకమైన ప్రశ్నలపై ఇచ్చునట్టి ఆదేశములకు బద్ధమై ఉండవలెను:

అయితే, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద ఏదేని ఆదేశమును జారీచేయుటకు ముందు తన అభిప్రాయమును అమలుకు సాధ్యమైనంతవరకు విన్నవించుకొనుటకు ప్రాధికార సంస్థకు అవకాశమునీయవలెను:

అంతేకాక, ప్రాధికార సంస్థచే చేపట్టబడిన సాంకేతిక లేదా పరిపాలనపరమైన విషయాలకు సంబంధించి ఆదేశములను జారీచేయుటకు ఈ పరిచ్ఛేదములో ఉన్నదేదియు కేంద్ర ప్రభుత్వమునకు ప్రాధికారమునీయదు.

(2) ఒక ప్రశ్న విధానపరమైనదా, లేదా కాదా అనే సందర్భములో కేంద్ర ప్రభుత్వము యొక్క నిర్ణయము అంతిమమైనదిగా ఉండవలెను.

[1][ఆదాయముపై పన్ను మినహాయింపు. 1961లో 43వది.

50ఏ. ఆదాయపు పన్ను చట్టము, 1961 లేదా తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికినీ ఆదాయము, లాభములు లేదా ఆర్థిక ప్రయోజనములపై పన్నుకు సంబంధించి, ప్రాధికారసంస్థ తన ఆదాయము, లాభములు లేదా ఆర్థిక ప్రయోజనములను ఆదాయపుపన్ను లేదా ఏదేని ఇతర పన్ను చెల్లించబడుటకు బాధ్యత వహించదు.]

ప్రత్యాయోజనము.

51. ప్రాధికార సంస్థ వ్రాతపూర్వకమైన సాధారణ లేదా ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఆ ఉత్తరవులో నిర్దిష్టపరచబడి ఏవైన ఉన్నయెడల అట్టి షరతులకు లోబడి (54వ పరిచ్ఛేదము క్రింద అధికారము మినహా) తాను అవసరమని భావించునట్టి ఈ చట్టము క్రింద తన అధికారములను మరియు కృత్యములను ప్రాధికార సంస్థ యొక్క ఎవరేని [2][సభ్యునికి లేదా అధికారికి] లేదా ఎవరేని ఇతర వ్యక్తికి ప్రత్యాయోజనము చేయవచ్చును.

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

52. ఈ చట్టము లేదా అందుచేయబడిన నియమము లేదా వినియమము క్రింద సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేనినైనను కేంద్ర ప్రభుత్వము లేదా ప్రాధికార సంస్థ లేదా చైర్ పర్సన్ లేదా ప్రాధికార సంస్థ యొక్క ఎవరేని సభ్యుని లేదా ఎవరేని అధికారి లేదా ఇతర ఉద్యోగిపై ఎట్టి దావా, అభియోగము లేదా ఇతర శాసనిక చర్య ఉండరాదు.

నియమములు చేయుటకు కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారము.

53. (1) కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఈ చట్టము యొక్క నిబంధనలను అమలు పరచునిమిత్తము నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకముగా పైన పేర్కొనబడిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండా ఈ క్రింది అన్నీ లేదా ఏదేని విషయముల కొరకు అట్టి నియమములు సమకూర్చవచ్చును; అవేవనగా:-

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 21 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టము ద్వారా పరిచ్ఛేదము 22, "సభ్యుడు, అధికారి" కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

(ఎ) 14వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఛైర్‌పర్సన్ మరియు సభ్యులు ఏ ప్రాధికార సమక్షములో పదవీ స్వీకార మరియు రహస్య పాలనా ప్రమాణము చేయునో ఆ ప్రరూపము మరియు రీతి;

[1][(ఎఎ) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) యొక్క ఖండము (బి) యొక్క ఉప ఖండము (ii) క్రింద అధిప్రమాణీకరణ నిమిత్తము ప్రాధికార సంస్థచే అభ్యర్థించు వ్యక్తి లేక సంస్థ అనుమతించబడవచ్చును;]

(బి) ఛైర్‌పర్సన్‌కు చెల్లించదగు జీతము మరియు భత్యములు మరియు సేవా షరతులు మరియు నిబంధనలు మరియు 14వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) క్రింద ప్రాధికార సంస్థ యొక్క సభ్యులకు చెల్లించదగు భత్యములు మరియు ప్రతిమూల్యము;

(సి) 17వ పరిచ్ఛేదము క్రింద ప్రాధికార సంస్థ యొక్క ఛైర్‌పర్సన్ ఇతర అధికారములు మరియు కృత్యములు;

(డి) 23వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (టి) క్రింద ప్రాధికార సంస్థ యొక్క ఇతర అధికారములు మరియు కృత్యములు;

(ఇ) 26వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ప్రాధికార సంస్థచే తయారుచేయబడు వార్షిక లెక్కల వివరణ ప్రరూపము;

(ఎఫ్) 27వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద సమర్పించబడు రిటర్నులు మరియు వివరణలు మరియు వివరముల ప్రరూపము, రీతి మరియు సమయము;

(జి) 27వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ప్రాధికార సంస్థ సమర్పించవలసి ఉండునట్టి వార్షిక నివేదిక ప్రరూపము మరియు రీతి మరియు సమయము;

[2][(జిఎ) 33బీ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద న్యాయ నిర్ణయ అధికారి యొక్క నియామకమునకు అర్హత మరియు అనుభవము మరియు రీతి;

(జిబి) 33సీ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద దాఖలు చేయబడు అపీలు కొరకు ప్రరూపము, రీతి మరియు రుసుము;]

(హెచ్) నియమములచే చేయవలసి ఉండు లేదా చేయబడు నిబంధన విషయములో ఆవశ్యకమగు లేదా విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

54. (1) ప్రాధికార సంస్థ అధిసూచన ద్వారా, ఈ చట్టపు నిబంధనలను నెరవేర్చు నిమిత్తము ఈ చట్టమునకు మరియు అందుచేయబడిన నియమములకు సంగతముగాను వినియమములను చేయవచ్చును. వినియమములు చేయుటకు ప్రాధికార సంస్థ యొక్క అధికారము.

(2) ప్రత్యేకముగాను మరియు పైన పేర్కొనబడిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండాను, ఈ క్రింద అన్నీ లేక ఏవేని విషయముల నిమిత్తము అట్టి వినియమములు సమకూర్చవచ్చును, అవేవనగా:-

---

1. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 23 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టము ద్వారా పరిచ్ఛేదము 23 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

[1][“(ఎ) ఖండము (ఎఎ) క్రింద ఆధార్ జీవావరణ వ్యవస్థలోని వ్యక్తి లేక సంస్థ లేదా వ్యక్తుల లేక సంస్థల యొక్క సమూహము, ఖండము (జి) జీవ పరిమాణ సంబంధిత సమాచారము మరియు ఖండము (కె) క్రింద జనాభా సంబంధిత సమాచారము ఖండము (ఎమ్) క్రింద నమోదుచేసుకొను ఏజెన్సీల ద్వారా వైయక్తిక వ్యక్తుల నుండి జనాభా సంబంధిత సమాచారము మరియు జీవ పరిమాణ సంబంధిత సమాచారమును సేకరించు ప్రక్రియ మరియు 2వ పరిచ్ఛేదపు ఖండము (పిఎ) క్రింద ఆధార్ సంఖ్యాదారుని యొక్క ఆఫ్‌లైను సత్యాపన విధానములు;]

(బి) 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద ఆధార్ సంఖ్య జారీ చేయుటకు జనాభా సంబంధిత సమాచారము మరియు జీవ పరిమాణ సమాచారమును సత్యాపనచేయు రీతి;

[2][(బిఎ) 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) క్రింద ప్రత్యామ్నాయ సారూప్య గుర్తింపును ఉత్పాదన చేయు రీతి;

(బిబి) 3ఏ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద నిర్వహించబడు ఆధార్ సంఖ్య రద్దుచేయు రీతి;]

(సి) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద ఆధార్ సంఖ్యాదారుని యొక్క గుర్తింపు నిరూపణగా ఆధార్ సంఖ్యను అంగీకరించేందుకు షరతులు;

[3][(సిఎ) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) క్రింద అభ్యర్థించు వ్యక్తులు లేక సంస్థలచే పాటించబడవలసి ఉండునట్టి గోప్యతా మరియు భద్రతా ప్రమాణములు;

(సిబి) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) క్రింద అభ్యర్థించు వ్యక్తుల లేక సంస్థల యొక్క వర్గీకరణ;]

(డి) 5వ పరిచ్ఛేదము క్రింద ఇతర వర్గముల వైయక్తిక వ్యక్తులకు ఆధార్ సంఖ్యను కేటాయించుట కొరకు ప్రాధికార సంస్థ తీసుకొనవలసిన ప్రత్యేక చర్యలు;

(ఇ) 6వ పరిచ్ఛేదము క్రింద జీవ పరిమాణ సంబంధిత సమాచారము మరియు జనాభా సంబంధిత సమాచారమును నవీకరించు రీతి;

(ఎఫ్) 8వ పరిచ్ఛేదము క్రింద ఆధార్ సంఖ్య అధిప్రమాణీకరణకు ప్రక్రియ;

[4][(ఎఫ్ఎ) 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బి)కి గల వినాయింపు క్రింద వైయక్తిక వ్యక్తి యొక్క ప్రత్యామ్నాయ మరియు ఆచరణీయ గుర్తింపు మార్గములు;

(ఎఫ్‌బి) ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎ) క్రింద సమ్మతిని పొందే రీతి, ఉపపరిచ్ఛేదము (3) క్రింద ఆఫ్‌లైను సత్యాపనకు లోనైయ్యే వైయక్తిక వ్యక్తికి సమాచారమును సమకూర్చు రీతి, మరియు 8ఏ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) యొక్క ఖండము (సి) క్రింద ఆఫ్‌లైను సత్యాపనను కోరు సంస్థల యొక్క బాధ్యత;]

1. 2019లోని 14వ చట్టము ద్వారా పరిచ్ఛేదము 24, ఖండము (ఎ) కొరకు బదులుగా ఉంచబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
2. అదే చట్టము ద్వారా పరిచ్ఛేదము 24 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
3. అదే చట్టము ద్వారా పరిచ్ఛేదము 24 చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).
4. అదే చట్టము ద్వారా చొప్పించబడినది (25.07.2019 నుండి అమలులోనికి వచ్చును).

(జి) 10వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానముచే నిర్వర్తించబడు ఇతర కృత్యములు;

(హెచ్)19వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద కోరంతో సహా ప్రాధికార సంస్థ యొక్క సమావేశముల సమయము మరియు స్థలములు మరియు అనుసరించవలసిన కార్యకలాపముల నిర్వహణ ప్రక్రియ;

(ఐ) 21వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ప్రాధికార సంస్థ యొక్క ముఖ్య కార్యనిర్వహణ అధికారి, అధికారులు మరియు ఇతర ఉద్యోగులకు చెల్లించదగు జీతము మరియు భత్యములు మరియు ఇతర సేవా నిబంధనలు మరియు షరతులు;

(జె) ఖండము (ఎ) క్రింద జనాభా సంబంధిత సమాచారము మరియు జీవ పరిమాణ సంబంధిత సమాచారము మరియు 23వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బి) క్రింద వాటి సేకరణ రీతి;

(కె) 23వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎఫ్) క్రింద కేంద్ర గుర్తింపుల దత్తాంశమును పదిలపరచు స్థానములో వైయక్తిక వ్యక్తుల సమాచారమును నిర్వహించు మరియు నవీకరించు రీతి;

(ఎల్) 23వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (జి) క్రింద ఆధార్ సంఖ్య మరియు సంబంధిత సమాచారమును వదిలివేయు మరియు చైతన్యరహితముచేయు రీతి;

(ఎమ్)23వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (హెచ్) క్రింద ఆధార్ సంఖ్యను ఉపయోగించుటకైన ఇతర ప్రయోజనములు వివిధ సబ్సిడీలు, లబ్ధులు, సేవలను సమకూర్చు లేదా వినియోగించు ప్రయోజనముల నిమిత్తము ఆధార్ సంఖ్యలు ఉపయోగించు రీతి;

(ఎన్) రిజిస్ట్రార్లు, నమోదుచేసుకొను ఏజెన్సీలను మరియు ఇతర సేవలు సమకూర్చువారిని చేర్చుకొను నిబంధనలు మరియు షరతులు మరియు 23వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఐ) క్రింద వారి యొక్క నియామకమును ప్రతిసంహరణ చేయుట;

(ఓ) 23వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (కె) క్రింద ఆధార్ సంఖ్యాదారుని యొక్క సమాచారమును పంచుకొను రీతి;

(పి) 23వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎమ్) క్రింద దత్తాంశ నిర్వహణ భద్రతా శిష్టాచార నియమావళి మరియు ఇతర సాంకేతిక సంరక్షణ చర్యలకు సంబంధించి వివిధ ప్రక్రియలు;

(క్యు) 23వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎన్) క్రింద ప్రస్తుతం ఆధార్ సంఖ్యాదారుకి కొత్త ఆధార్ సంఖ్యను జారీచేయు ప్రక్రియ;

(ఆర్) రిజిస్ట్రార్లు, నమోదు చేసుకొను ఏజెన్సీలు లేదా ఇతర సేవలు సమకూర్చువారు 23వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఓ) క్రింద వారిచే సమకూర్చబడిన సేవల కొరకు అట్టి ఫీజులను వసూలుచేయు నిమిత్తము వారికి ప్రాధికారమునిచ్చు రీతి;

(ఎస్) 23వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఆర్) క్రింద రిజిస్ట్రారు, నమోదుచేసుకొను ఏజెన్సీలు మరియు ఇతర సేవలు సమకూర్చు వారిచే అనుసరించవలసి ఉండునట్టి విధానములు మరియు ఆచరణలు;

(టి) 28వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5)కు గల వినాయింపు క్రింద ఆధార్ సంఖ్యాదారునిచే గుర్తింపు సమాచార ప్రవేశ సౌలభ్యమును పొందు రీతి;

(యు) 29వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద, ఈ చట్టము క్రింద సేకరించిన లేదా సృష్టించబడిన ప్రధాన జీవ పరిమాణ సంబంధిత సమాచారముకానట్టి గుర్తింపు సమాచారమును పంచుకొను రీతి;

(వి) 31వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద జనాభా సంబంధిత సమాచారమును మరియు ఉపపరిచ్ఛేదము (2) క్రింద జీవ పరిమాణ సంబంధిత సమాచారమును మార్పుచేయు రీతి;

(డబ్ల్యు) 32వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద అధిప్రమాణీకరణ కొరకైన అభ్యర్థనను [illegible] మరియు దానిపై స్పందన మరియు 32వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఆధార్ సంఖ్యాదారునిచే అధిప్రమాణీకరణ రికార్డులను పొందు రీతి;

(ఎక్స్) వినియమములచే చేయవలసి ఉండునట్టి లేదా చేయబడు నిబంధన విషయములో లేదా నిర్దిష్టపరచబడవలసియుండు లేదా కోరబడవలసినట్టి ఏదేని ఇతర విషయము.

నియమములు మరియు వినియమములను పార్లమెంటు సమక్షమున ఉంచవలసి ఉండుట.

55. ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమము మరియు ప్రతి వినియమము అవి చేయబడిన వెను వెంటనే పార్లమెంటు అధివేశనములో ఉన్నపుడు దాని ఉభయ సదనముల సమక్షమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు ఉంచవలెను. అట్టి కాలావధి, ఒకే అధివేశనములోగాని, వరుసగావచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలోగాని చేరియుండవచ్చును. పైన చెప్పినట్టి అధివేశనమునకు లేదా వరుసగావచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఉభయ సదనములు ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు అంగీకరించినచో లేక ఉభయ సదనములు ఆ నియమమును చేయరాదని అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగా ఎట్టి ప్రభావమును కలిగిఉండదు అయినప్పటికినీ, అట్టి ఏదేని మార్పు లేక రద్దు అంతకు పూర్వము, ఆ నియమము క్రిందచేసి ఉండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

ఇతర శాసనముల వర్తింపునకు ప్రతిబంధకము కారాదు.

56. ఈ చట్టము యొక్క నిబంధనలు ప్రస్తుతము అమలునందున్న ఏవేని ఇతర శాసనములకు అదనముగా ఉండి మరియు దానిని న్యూనతపరచునవిగా ఉండరాదు.

57. 2019లోని 14వ చట్టము పరిచ్ఛేదము 25 ద్వారా లుప్తము చేయబడినది.

58. (1) ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటలో ఏదేని ఇబ్బంది ఏర్పడిన యెడల, కేంద్ర ప్రభుత్వము సదరు ఇబ్బందిని తొలగించు నిమిత్తము తాను అవసరమని భావించునట్టియు ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనట్టి నిబంధనలను, అధికారిక రాజపత్రములో ఉత్తరువును ప్రచురించుట ద్వారా చేయవచ్చును. ఇబ్బందులు తొలగించుటకు అధికారము.

అయితే, ఈ చట్టము ప్రారంభము నుండి మూడు సంవత్సరములు ముగిసిన తరువాత, ఈ పరిచ్ఛేదము క్రింద అట్టి ఏ ఉత్తరువును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువు, దానిని చేసిన సాధ్యమైనంత వెంటనే, పార్లమెంటు యొక్క ఉభయసదనముల సమక్షమున ఉంచవలెను.

59. 28 జనవరి, 2009 తేదీగల అధిసూచన సంఖ్య ఏ-43011/02/2009 - పరిపాలన-I ప్లానింగు కమీషను, భారత ప్రభుత్వ తీర్మానము లేదా సందర్భానుసారముగా 12 సెప్టెంబరు 2015వ తేదీగల ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక శాఖచే మంత్రి మండలి సచివాలయం అధిసూచన సంఖ్య ఎస్.ఓ.2492 (ఈ) క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన లేదా తీసుకొనబడిన ఏ చర్యయైనను ఈ చట్టము క్రింద చేయబడిన లేదా తీసుకొనబడిన దానిగా భావించుకొనబడవలెను. వ్యావృత్తులు.

జి. నారాయణ రాజు,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati.